నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శనివారం 29 జూలై 2023 | 1

వాగులు దాటి.... వైద్య శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-మంగపేట

వర్షాకాలం సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వ వైద్యులు ఉధ్రుతంగా ప్రవహిస్తున్న వాగులను సైతం దాటి గిరిజనులకు వైద్యం అందిస్తున్నారు. శుక్రవారం మండలంలోని చుంచుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమున ఆసుపత్రి పరిధిలోని శనిగకుంట గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామానికి మధ్యలో ఉధ్రుతంగా ప్రవహిస్తున్ పెద్దఒర్రె దాటి గిరిజనులకు వైద్యం చేసి ఉచిత మందులు అందించారు. వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే, మలేరియా పరీక్షలు, డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించినట్లు యమున తెలిపారు. కార్యక్రమంలో హెచ్వీ ముత్తమ్మ, ఏఎన్ఎం సారమ్మ ఆశ సుశీల పాల్గొన్నారు.

ఏసీరెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

బీజేపీని గద్దె దించి బీఆర్ఎస్ మెడలు వంచాలి ప్రజా పోరాటాలను అణచివేస్తే సహించేది లేదు
సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు







నవతెలంగాణ-జనగామ

దోపిడీ, అణిచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పీడిత ప్రజల పక్షాన నిలబడిన ఏసీ రెడ్డి నరసింహారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన జనగామ గడ్డపై సాయుధపోరాటానికి ముందుండి నడిపించిన ప్రజానేత, ఉద్యమ సూర్యుడు, త్యాగశీలి ఏసీరెడ్డి అని అన్నారు. శుక్రవారం ఏసీ రెడ్డి నర్సింహారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక వైష్ణవి గార్డెన్‌లో సభ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు స్థానిక బస్టాండ్ చౌరస్తా నుంచి డప్పు కళాకారుల ప్రదర్శన బృందంతో, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో బీవీ రాఘవులుతో పాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, పార్టీ సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్.. ఏసీ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీవీ రాఘవులు మాట్లాడుతూ.. ఏసిరెడ్డి నర్సింహారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నైజాం సర్కారుకు, దొరలకు ఎదురొడ్డి పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి అని తెలిపారు. సాయుధ పోరాట నినాదమైన 'దున్నేవానికే భూమి' ఆచరణలోకి వచ్చిందని, ఫలితంగా ప్రభుత్వం భూసంస్కరణల చట్టం తెచ్చిందన్నారు. జనగామ ఎమ్మెల్యేగా పనిచేసిన ఏసీరెడ్డి.. స్వంత ఆస్తులుగాని, భూములు కాని సంపాదించుకోలేదని తెలిపారు. పెండ్లి చేసుకుంటే పార్టీకి, ఉద్యమాలకు ఆటంకమని భావించి పెళ్లి చేసుకోకుండా బతికిన నిస్వార్థ, నిరాడంబర వ్యక్తని కొనియాడారు. ఏసీ రెడ్డి మరణించే నాటికి ఆయన ఒంటిపై బట్టలతో పాటు అదనంగా మరో జత మాత్రమే కల్గిన త్యాగశీలి అని అన్నారు. ఆయన మరణించి 32 ఏండ్లు అయినప్పటికీ ఇంకా మనమధ్యే ఉన్నట్టు ఉందన్నారు.

దేశంలో బీజేపీ ప్రభుత్వం మతం మత్తు రుద్ది ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ, ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ పెద్ద ఎత్తున నిరుద్యోగాన్ని పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ ప్రజా హక్కులను, రాజ్యాంగం విలువలను కాలరాస్తోందని, భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు. దేశ జీడీపీ గణనీయంగా పడిపోవడంతో దేశం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతుందన్నారు. నీళ్లు నిధులు, నియామకాల లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన మేరకు పోడు భూముల దరఖాస్తులను పరిశీలించి హక్కు పత్రాలను ఇవ్వాలని, గిరిజనుల, ఆదివాసులపైన ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. ధరణిలోని లోపాలను తక్షణమే సరిచేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే వరద ముప్పుతో అన్ని కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలకు ఆదుకోవాలని అన్నారు.





చరిత్రలో ఇంతటి భారీ వర్షం ఎప్పుడు చూడలేదు

మృతి చెందిన వారి కుటుంబాలకు
రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా
తక్షణ సాయం కింద
రూ. 25 వేల మంజూరు
వరద బాధితులను
అన్ని విధాల ఆదుకుంటాం
కొండాయికి హెలికాప్టర్ ద్వారా
సహాయ చర్యలు.
జిల్లాలో 8మంది మృతి
మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో ములుగు జిల్లాలో పడినంత వర్షం చరిత్రలో ఎప్పుడు చూడలేదని, వరద బాధితులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ములుగు జిల్లా ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి ఎస్ క్రిష్ణ, ఆదిత్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌ఛార్జి ప్రత్యేక అధికారి గౌతమ్ తోపాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 70 సెంటీమీటర్లు పైగా భారీ వర్షపాతం నమోదయిందని, ఇప్పటివరకు జిల్లాలో 8 మంది మృత్యు వాతపడ్డారని అన్నారు. భూపాలపల్లి జిల్లాలోని మోరువంచ గ్రామంలో ముగ్గురు వ్యక్తులు నీటి ప్రవాహంలో కొట్టుకపోయారని, రెండు జిల్లాలలో వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. నీటిలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్ కేటాయించారని, బాధితులకు ఆహారం, మంచినీరు అందిస్తున్నట్టు తెలిపారు. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో 80 మంది గ్రామస్తులు నీటిలో చిక్కుకున్నారని, వారికి హెలికాప్టర్ ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అందిస్తున్నామన్నారు. హెలిక్యాప్టర్ ద్వారా బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్టు తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలకు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల పరిహారం, అన్ని విధాలుగా నష్టపోయిన వారికి కుటుంబాలకు 25 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఏటూరునాగారం సమీపంలోని రామన్నగూడెం వద్ద పుష్కర ఘాటు వద్ద గతంలో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం 18 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నదని అన్నారు. జిల్లాలో 27 పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆయా కేంద్రాలను వెయ్యికి పైగా మంది బాధితులు ఉన్నారని, రానున్న రోజులలో ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపలు పట్టేందుకు చెరులో దిగే మత్స్యకారులపై కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. కూలిపోయే ప్రమాదకరంగా ఉన్న రోడ్ల రాకపోకలను నిలిపివేశామని, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను పరమత్తులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లుతెలిపారు. ఎక్కడైతే వరదలు తగ్గలేదో తగ్గిన వెంటనే, మరమ్మత్తులు చేయడం చేపడతామని అన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ కోటి రూపాయలను మంజూరు చేశారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సిఈఓ విజయ భాస్కరరావు, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్, డీపీఆర్ఓ రఫీక్ పాల్గొన్నారు.

పునరుద్ధరణ పనులు ప్రారంభించాలి

భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పస్రా - ఏటూరు నాగారం జాతీయ రహదారి పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పస్రా ఏటూరు నాగారం జాతీయ రహదారిని మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ ఎంపీ కవిత, జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్ కో చైర్మెన్ సతీష్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి ఎస్ క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, గ్రంథాలయ చైర్మెన్ గోవింద్ నాయక్ తో కలిసి పరిశీలించారు. జాతీయ రహదారి పునరుద్ధరణకు సంబంధించిన పూర్తి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అన్నారు. అదే విధంగా రహదారి పై రాక పోకలు జరిగే విధంగా వెంటనే రహదారి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, డీపీఓ వెంకయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఓఎస్డి, తహసీల్దార్, ఎంపీడీఓ, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హెలిక్యాప్టర్‌తో సహాయ చర్యలు

జిల్లా జిల్లా కలెక్టర్ ,ఎస్పీ ఉన్నతాధికారులతో వరద ప్రవహిత ప్రాంతాలపై మంత్రి సత్యవతి రాథోడ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ కొండాయిలో భారీ వర్షాల కారణంగా అక్కడి ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడంతోపాటు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు, హెలికాప్టర్ ద్వారా అందిస్తున్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలకు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు.

రహదారులను పరిశీలించిన మంత్రి

గోవిందరావుపేట : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరదలకు దెబ్బతిన్న రహదారులను శుక్రవారం మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపీ మాలోత్ కవిత కలెక్టర్ ఇలా త్రిపాటి తో కలిసి పరిశీలించారు. 163వ జాతీయ రహదారి గుండ్ల వాగు వంతెన వద్ద వంతెన ఇరువైపులా పడిన గండ్లను పరిశీలించి నివేదికలు తయా రుచేసి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పస్రా నార్లాపూర్ దెబ్బతిన్న ఆర్ అండ్‌బి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని స్థానిక తహసిల్దార్ అల్లం రాజకుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ములుగు జిల్లా వరదల ప్రత్యేక అధికారిగా నియమితులైన కృష్ణ ఆదిత్య పర్యవేక్షించాలని సూచించారు. పూర్తి నష్ట నివేదికలను తయారు చేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు సాయి కుమార్, మేడారం బోర్డు డైరెక్టర్ చందు లాల్,జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సురేందర్,ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ,అధికార ప్రతినిధి సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి కొండ శ్రీనివాస్,భద్రయ్య సుమలత మరియు తదితరులు పాల్గొన్నారు.

సహాయక చర్యలపై నిరంతర పర్యవేక్షణ

ములుగు : జిల్లాలో జరిగే వరద బీభత్సాన్ని ములుగు ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె కొండాయి గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన తెగిపోయిన మల్యాల దొడ్ల గ్రామాల ప్రజలను, వరదలో గల్లంతైన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. వరదల మూలంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని, యుద్ధపాతిపదికన చర్యలు చేపట్టి ఇక్కడ జనజీవనం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దొడ్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వరద నష్టాన్ని పరిశీలించారు. అధికారులకు త్వరగా నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వాన్ని పంపాలని సూచించారు.

వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం : మంత్రి



నవతెలంగాణ-భూపాలపల్లి

వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. భూపాలపల్లి జిల్లాలో భారీ వరదల నేపథ్యంలో బాధితులను జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ఆమె పరామర్శించారు. మోరంచ గ్రామం తీవ్రంగా దెబ్బతిందని, భూపాలపల్లి జిల్లాలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 600 సెంమీ వర్షం పడిందని అన్నారు. దీంతో గ్రామం ముంపునకు గురైందని తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ , యంత్రాంగం ప్రభుత్వం అప్రమత్తమై రెస్క్యూబృందాలను ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని అన్నారు. దురదృష్టవశాత్తు గ్రామంలోని నలుగురు గల్లంతయ్యారని, వారి కోసం ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు జరుగుతున్నాయన్నారు. మోరంచ గ్రామంలో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, నష్టపోయిన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రామస్తులకు ఆర్థిక సహాయం అదేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొరంచపల్లి గ్రామంలో వరదనీటి ప్రవాహానికి తెగిపోయిన రోడ్లను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తిచేస్తామన్నారు. అంతకుముందు పునరావాస కేంద్రాల్లో పర్యటించిన జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్ మాట్లాడుతూ గ్రామంలో వరదల కారణంగా మరణించిన పశువులు, కూలిపోయిన ఇండ్లు, ఇతర నష్ట వివరాలను సేకరిస్తున్నామని ప్రభుత్వం తరఫున పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐఏఎస్ ఐపీఎస్‌లకే ఆయన గురువు

తొలి తరం ఉపాధ్యాయులు,
ఆంగ్ల ఉపాధ్యాయ విద్యావేత్త
దావూద్ సార్ ఇక లేరు
పాడే మోసి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే
పార్థివ దేహానికి ఎమ్మెల్సీ నివాళి
సందర్శించి సానుభూతి తెలిపిన 'సీపీఐ(ఎం)'



నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ స్వాతంత్రానంతరం తొలితరం ఉపాధ్యాయులు ఎంతోమంది ఐఏఎస్ లకు ఐపీఎస్‌లకు విద్యావేత్తలకు మేధావులకు గురువుగా రాణించిన ప్రముఖ ఉపాధ్యాయులు ఆంగ్ల ఉపాధ్యాయ విద్యావేత్త షేక్ దావూద్ సార్ (95) ఇక లేరు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన సుపరిచితులు, మైనారిటీ నాయకులు, అన్ని వర్గాల ప్రజలకు అత్యంత సన్నిహితులు, రిటైర్డ్ టీచర్ షేక్ దావూద్ సార్ అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆంగ్ల భాష బోధనలో మదుమధురంగా విద్యార్థుల పట్ల అనురాగంగా సహ ఉ పాధ్యాయులతో సన్నిహితంగా సమాజంలోని ప్రజలతో మమేకమైన షేక్ దావూద్ కు మానుకోట సమాజం సార్ అనే బిరుదును ఇవ్వకనే ఇచ్చింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా విద్యార్థులు ఉపాధ్యాయులు సమాజంలోని అన్ని వర్గా ల ప్రజలు వ్యాపారులు ప్రజాప్రతినిధులు అందరూ ఆయనను సార్ అని గౌరవంగా సంబోధిస్తారు. స్వాతంత్రానంతరం ఆయన సుమారు 30 సంవత్సరాలు పాటు ఆంగ్ల భాషా బోధించారు మహబూబాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఉన్న హైస్కూల్లో ఆంగ్ల బోధన చేస్తూ ఉపాధ్యాయులుగా పనిచేస్తూనే 1990లో పదవీ విరమణ పొందారు. "ర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాంభద్రయ్య బండి పుల్లయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆయన శిష్యులే. వృత్తి నిబద్ధత అంకితభావంతో ప్రతినిత్యం విద్యార్థులకు ఆంగ్ల భాష బోధనలో అగ్రగామిగా నిలిచారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండగానే ఎంతోమంది పేద విద్యార్థులకు ఆయన ఆర్థిక సహాయం చేసి పరీక్ష ఫీజులు చెల్లించి వారికి ఆప్తుడుగా నిలిచారు. మహబూబాబాద్ ప్రాంతంలో మూడు తరాల ఉపాధ్యా యులకు ఆయన గురువుగా ఉన్నారు. ఈ ప్రాంతంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఆయనను గురువుగా స్వీకరిం చేవారు. ఆయన శిష్యులు ఎంతోమంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లుగా, డాక్టర్లు, న్యాయవాదులుగా ప్రభుత్వ రంగంలో అధికారులుగా ఉన్నారు. ఆయన దగ్గర విద్య నేర్చుకున్న విద్యార్థులు ఎంతోమంది దేశ విదేశాల్లో సేవలు అందిస్తున్నారు. మైనార్టీ నాయకులుగా ఉన్నప్పటికీ మతసామరస్యాన్ని పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలతో ఆప్తునిగా కీర్తి గడించారు. పదవి విరమణ పొందిన తర్వాత అతనికి వచ్చే పింఛన్తో పేద విద్యా ర్థులకు వితంతువులకు అనాథలకు వద్దులకు ఆర్థిక సాయం చేస్తూ అందరికీ మన్ననలు పొందారు. ఆయన మనవడు షేక్ జావిద్ నవ తెలంగాణ దిన పత్రికలో ఖమ్మం ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ గా పనిచేస్తున్నారు దావూద్ సార్‌కు ఐదుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. దావూద్ మరణ వార్త వినగానే ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఇంటికి వెళ్లి మతదేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలో పాల్గొని తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలి పారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, గద్దె రవి, సలీం,కో ఆప్షన్ ఇస్మాయిల్, జానీ, ఇక్బాల్, ఆసీఫ్, భారాస నాయకులు, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు గద్దె రవి, సలీం,కో ఆప్షన్ ఇస్మాయిల్, జానీ, ఇక్బాల్ ,ప్రముఖ వైద్యులు డాక్టర్ నెహ్రూ జమాతే ఇస్లామి హింద్ ఆర్గనైజర్, రాష్ట్ర, జిల్లా ప్రజలు దావూద్ సార్ అంత్య క్రియల్లో పాల్గొన్నారు.









కాళేశ్వరానికి భారీ వరద

మెడిగడ్డ, అన్నారం బ్యారేజీ పూర్తి గేట్లు ఎత్తివేత
ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 1337770 క్యూసెక్కులు
రెండవ ప్రమాద హెచ్చరిక జారీ...

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రవావం పెరుగుతోంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు బారీగా వచ్చి చేరుతుండడంతో ఇంజినీరింగ్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. మేడిగడ్డ బ్యారేజీకి 1337770 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అధికారులు పూర్తిగా 85 గేట్లు తెరిచి అదేస్థాయిలో 1337770 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 99.10 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ప్రాణహిత నదులు పోటెత్తుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి 14. 60 మీటర్ల లెవల్‌తో ప్రవహిస్తోంది. దీంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 1045745 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజి మొత్తం 66 గేట్లకు గాను 66గేట్లు ఎత్తి అదేస్థాయిలో 1045745 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.దీంతో మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు నిండు కుండను తలపిస్తున్నాయి. అలాగే అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

పంట పొలాల్లో ఇసుక మేటలు

మంగపేట మండలంలో 50 ఎకరాల్లో పంట నష్టం

నవతెలంగాణ-మంగపేట

భారీగా కురుస్తున్న వర్షాలకు కొత్తూరు మొట్లగూడెంలోని గౌరారంవాగు పొంగి పొర్లడంతో వరద వరి పంట పొలాల్లోకి మల్లడంతో ఇసుక మేటలు వేసి 26మంది రైతులకు చెందిన సుమారు 60 ఎకరాల్లో పంట నష్ట పోయినట్లు బాధిత రైతులు తెలిపారు.

కొత్తూరు మొట్లగూడెంకు చెందిన బంగారు మోహన కృష్ణ, జిగట బాబు, బంగారు నాగేశ్వ రావు, జిగట సరోజన, లొల్లి శంకర్, బంగారు సత్యం, బంగారు సంధ్య, బంగారు నర్సయ్య, యాలం తాతారావు, లొల్లి నారయణ, పొడెం పాపయ్య, బంగారు వెంకటనర్సయ్య, వట్టం ధశరథం, పొడెం సాంబయ్య, పొడెం శ్రీనివాస్, బంగారు పాపక్క, జిగట శాంత, బంగారు క్రిష్ణ, లొల్లి సీతయ్య, బంగారు క్రిష్ణరావు బంగారు నర్సింహరావు, బంగారు బాబురావు, బంగారు అప్పారావు, మహేష్, ఈసం రామయ్య, బంగారు నరేష్‌కు చెందిన 60 ఎకరాల వరి పొలాల్లో ఇసుక మేటలు వేసి పంట నష్టం జరిగింది. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాదిత రైతుల పంట పొలాల్లో సర్వే చేసి నష్ట పరిహారం ఇప్పించాలని బాధితులు డిమాండ్ చేశారు.

ఉన్న మూడు ఎకరాలు ఇసుకమేటలు

గోవిందరావుపేట : మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన మసిక కొమరయ్యకు చెందిన మూడెకరాల భూమి ఇసుక మేటలు వేసింది. శుక్రవారం బాధితుడు మీడియాతో తన గోడు వెళ్ళబోసుకున్నాడు. అమతండా కర్లపెల్లి గుండ్లవాగు వంతెన పక్కనే ఉన్న భూమి పూర్తిస్థాయిలో గుండ్ల వాగు ప్రవాహంలో వాగుగా మారిపోయిందని, దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని వాపోయారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి కోరారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృత్యువాత



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జడల్‌పేట గ్రామం పిల్లల మర్రి తిరుపతికి చెందిన పాడి గేదే విద్యుద్ఘాతంతో మృత్యువాత పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వర్షానికి విద్యుత్ స్తంభం విరిగి పడి ఉండ గా ప్రమాదవశాత్తు తీగలకు తగిలి పాడి గేదే మృత్యువాత పడింది. పాడి గేద విలువ రూ.50వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం వల్లే మేత కోసం వెళ్లి విద్యుత్ తీగలకు తగిలి గేదె మృతిచెందిందని, ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

23వ రోజు కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ- ములుగు/మహాదేవపూర్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పరిష్కారం కోసం చేపట్టిన నిర్వదిక సమ్మె శుక్రవారం 23వ రోజు కొనసాగింది. సమ్మెను ఉద్దేశించి సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్ జితేంద్రచారి మాట్లాడారు. ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వారి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో...

పాశుద్య కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మహదేవపూర్ మండలంలో శుక్రవారం23వ రోజు సమ్మె కొనసాగింది. సమ్మెకు మెట్పల్లి సర్పంచ్ ముల్కల శోభ రవీందర్ రెడ్డి మద్దతు తెలిపారు. బెగళూరు సర్పంచ్ ఆకుల సమ్మక్క ఆమె కుమారుడు ఆకుల రాజయ్య మద్దతు తెలిపారు. కార్మికుల కష్టాలు చూసి వారికి ఒకరోజు భోజన సదుపాయం కల్పించారు. సంఘం అధ్యక్షులు ఠాకూర్ కేసర్‌సింగ్, కుమ్మరి రాజబాబు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజలను ఆదుకునే విధంగా సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆదుకునేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. భారీ వర్షానికి కొట్టుకుపోయిన మండలకేంద్రంలోని చలి వాగు బ్రిడ్జి రోడ్డును, కొట్టుకుపోయిన పంట పొలాలను, అంకుషాపురం,మేదరమెట్ల గ్రామాల్లో రోడ్లను, పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చలి వాగు, పెద్ద వాగు, చిన్న వాగులను నమ్ముకొని రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. గతంలో కంటే ఈ సారి ఎవరు ఉహించని విధంగా మూడు వాగులు పొంగి పొర్లడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పంట పొలాల్లో ఇసుక మేటలు మెట్టి, రోడ్లు కోతకు గురై, విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరా లేక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం బాధాకరమన్నారు. అన్న దాతను కాపాడుకోవాల్సిన బాధ్యత అదరిదపై ఉందన్నారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన సర్పంచ్ మోటె ధర్మారావు తల్లి మోటె రాధాభాయి,మంగళపల్లి ఓదెమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, జిల్లా నాయ కులు పున్నం చందర్ రావ్, కొడారి రమేష్, సర్పంచ్ లు రాములు, అరవింద్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,చంద్రమౌళి, శ్రీనివాస్, నాయకులు రామారావు, దోమకుంట్ల రమేష్, నరసింహా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జీఎంఆర్ ట్రస్ట్ సహాయం

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మండలం, మొరంచ్చపల్లి గ్రామ ప్రజల నిత్యావసరాల కొరకు జీఎంఆర్ఎం ట్రస్ట్ నుండి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా గండ్ర వెంకట రమణా రెడ్డి, సోదరులు గండ్ర భూపాల్ రెడ్డి ఆర్థిక సహాయం అందించగా మరొక్క సోదరుడు గండ్ర శ్రీనివాస్ రెడ్డి బాధిత ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ అందిస్తామని, కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం

నవతెలంగాణ- ములుగు

వెంకటాపూర్ మండలంలోని భుర్గుపేట గ్రామానికి చెందిన బండసారయ్య, సారమ్మ,రాజమ్మ కుటుంబ సభ్యులకు వెంకటాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు రూ.5 వేల ఆర్థిక సాయం, 50 కేజీల బియ్యం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల ఇన్‌చార్జి బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెరువు కట్ట తెగి ముగ్గురు మరణిం చడం భదకారమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముంపునకు గురైన కుటుంబాలకు తక్షణ సాయం రూ.10 వేలు అందించాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, సర్పంచ్ చేద సరంగాంపిన్ రెడ్డి రాజీ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ భీంరావ్, చిట్యాల రత్నాకర్ రావుతిరుపతి రావు,గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, ఉట్లురి సదానందం,శ్యామల జయపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ములుగు జిల్లా భారత జాగృతి చేయూత

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షానికి బూరుగుపేట గ్రామానికి సమీపంలో ఉన్న మారేడు గొండ చెరువు తెగి ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరు మతునిగా కనిపించారు, మిగతా ఇద్దరి ఆచూకీ తెలియలేదు. మతుని కుటుంబాన్ని శుక్రవారం భారత జాగతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరిక రవీందర్ ఆధ్వర్యంలో సుమారుగా నాలుగు కిలోమీటర్లు కాలినడకగా వాగులు వంకలు దాటుకుంటూ బూరుగుపేట గ్రామానికి వెళ్లి బండ సారయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయల నగదు 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. డాక్టర్ రవీందర్ వైద్య పరంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. మృతుడు సారయ్య కుటుంబంతోపాటు ఆచూకి తెలియని ఇద్దరు కుటుంబాలను పరామర్శించారు. ములుగు జిల్లా జాగృతి యువజన విభాగం అధ్యక్షులు మోడెం శివశంకర్ గౌడ్, అధికార ప్రతినిధి ఏ రామ్ గౌడ్, జాగతి నాయకులు రాజ్ కుమార్,జి హరీష్, శివ, శ్రీను, స్వామి, శివ,తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

వారం రోజులనుండి మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాలలో ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులై కుటుంబాలకు రాజుపేట శ్రీరామక్రుష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడిశ నాగ రమేష్ ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మండలంలోని కొత్త మల్లూరుకు చెందిన గుండారపు రామకష్ణ, నాగమణి, బాలన్నగూడెం గ్రామపంచాయతీ నరేంద్రావుపేటకు చెందిన తాటి అనురాధ కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయంగా నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. పోడెం రాంబాబు, వట్టం శ్రీను, మాటూరి వినోద్, పరమేశ్వరరావు, గుమ్మల నరసింహ, బట్ట ప్రణయ్, మునిగేల హరికష్ణ, గుమ్మల గణేష్, బట్టా యశ్వంత్, గుమ్మల కష్ణవేణి, సరోజన, కోటి, మాటూరి చెంచులక్ష్మి, సరిత, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, గుమ్మల వీరస్వామి, మునిగేల మహేష్, నరేష్, చౌలం సాయిబాబు పాల్గొన్నారు.

కోటగుళ్లకు గాజులు బహూకరణ

నవతెలంగాణ-గణపురం

గణపేశ్వరాలయం కోట గుళ్ళు శ్రీ భవాని మాతకు అధిక శ్రావణ మాస ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హాల్ నిర్వాహకులు సంగెపు మానస, సతీష్ కుమార్ దంపతులు రూ.5 వేలతో మట్టి గాజులను బహూకరించారు. ప్రతి సంవత్సరం శ్రీ భవాని మాతకు మానస, సతీష్ కుమార్ దంపతులు మట్టి గాజులను బహుకరిస్తున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు నరేష్ ఆశీర్వ చనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారికి మట్టి గాజులను బహుకరించిన మానస, సతీష్ కుమార్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా అధికారుల పర్యటనలు



వరద నష్టం అంచనా పై నివేదిక తయారు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

భారీ వరదలు నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భూపాల పల్లి జిల్లాలో కరకనపల్లి ప్రభుత్వ పాఠశాల సిఎస్ఐ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొరంచపల్లి గ్రామంలో వరదనీటి ప్రవాహానికి తెగిపోయిన రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిత్యవసర సరుకులు ప్యాకెట్ల రూపంలో బాధితులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బట్టలు చద్దర్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చిట్యాల, రేగొండ ఘనపురం మండలాలలో 24 గంటల్లో 600 మిల్లీమీటర్లకు పైగా భారీ వర్షం పడిందని, వరంగల్ భూపాల్ పల్లి జాతీయ రహదారి రెండు మూడు చోట్ల దెబ్బతిందని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. గోదావరి నది బేసిన్‌లో మల్హార్‌రావ్, పలిమెల, మహముత్తారం, మహదేవపూర్ కాటారం మండలం లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తర లించామన్నారు. మోరంచపల్లిలో నలుగురు గల్లంతవ్వగా గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. గ్రామంలో అధికారుల బందం పర్యటించి అవసరమైన చర్యలు తీసుకుంటామని, సాయంత్రం నాటికి పరిస్థితి మరోసారి సమీక్షి స్తామని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. శుక్రవారం అన్నారం బ్యారేజ్‌కు వెళ్ళి అక్కడ వరద ఉధృతిని పరిశీలించారు. వరద ప్రభావిత గ్రామం పుసుకుపల్లిని, కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. కాళేశ్వరంలో పుష్కర ఘాట్‌ల వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. గోదా వరికి వరద పెరుగుతున్నందున పర్యాటకులు మేడిగడ్డ, అన్నారం వెళ్ల వద్దన్నారు. ప్రజలు పరిస్థి తులకు అనుగుణంగా అధికారుల సూచనలను పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న చెరువులు, వాగులు, రహదారుల వద్ద పోలీసు సిబ్బంది, బారికేడింగ్ ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు మోరంచ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ముగ్గురు మహిళలు, ఒక పురుషుడు వరదల్లో గల్లంతైన వారి ఆచూకీ కోసం డ్రోన్ కెమెరాతోపాటు, ఎన్‌డీఆర్ఎఫ్ జిల్లా పోలీసులు గాలిస్తున్నారన్నారు. డీఎస్పీలు జి రామ్మోహన్ రెడ్డి, ఏ రాములు, సీఐలు వేణుచందర్, రామ్‌నర్సింహారెడ్డి, కిరణ్, రంజిత్ రావు, కాలేశ్వరం ఎస్సై లక్ష్మణ్, ఎంపీడీవో, రవీంద్రనాథ్ ఎంపీవో ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్పర్సన్ పరిశీలన

గణపురం : మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ భవేష్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరిశీలించారు. గాంధీనగర్ గ్రామంలోని సిఎస్ఐ పాఠశాలలో కర్కపల్లి గణపురం పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి బాధితులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం భోజన సౌకర్యాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు బాధితులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంత మండల కేంద్రంలో గర్భసముద్రం చెరువు మత్తడిని పరిశీలించి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు.

వంగపల్లి వాణి చెరువుకు గండి కొట్టిన ఐబీ అధికారులు

మండలంలోని బుద్దారం వంగపల్లి వాణి చెరువు ప్రమాదకరంగా మారింది. చెరువు తెగిపోయే ప్రమాదంగా ఉండడంతో శుక్రవారం ఎస్ ఈ మోహన్ రావు డిఈ బసవ ప్రసాద్ గౌడ్ ఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. సరస్సు ఉధృతంగా మత్తడి పడుతుండడంతో మత్తడి ప్రాంతాన్ని పరిశీలించారు గాంధీనగర్ వద్ద పరకాల ములుగు ప్రధాన రహదారి కోతకు గురి కావడంతో ట్రాక్టర్ ద్వారా వెళ్లి పరిశీలించారు. వంగపల్లి వాణి చెరువుకు ఐబి డిఈ ప్రసాద్ గౌడ్ స్వయంగా జెసిబితో గండి కొట్టించారు.

బాధితులకు దుస్తులు పంపిణీ

మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్ పునరావాస కేంద్రాలను శుక్రవారం జడ్పీటీసీ గండ్ర పద్మ - భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సత్యనారాయణ రావు దంపతులు పరిశీలించి దుస్తులు, ఆహార పొట్లాలను శుక్రవారం పంపిణీ చేశారు. మోరంచ బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం రూ. 50 వేలు, మతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం చేయాలని డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

గోదావరి వరదను డీసీఆర్బీ డిఎస్పీ పరిశీలన

మంగపేట : మండలంలోని గోదావరి నది వరద ఉధృతిని ములుగు జిల్లా డీసీఆర్బీ డిఎస్పీ శోభన్ కుమార్, ఎస్సై రవికుమార్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. కమలాపురం ఇంటెక్వెల్, మంగపేట పుష్కరఘాట్, గౌరారం వాగు సహాయక చర్యలు చేపట్టారు. నర్సాపురం బోరు రైస్ మిల్ ప్రాంతంలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. గోదావరి వరద ముంపును అంచనా వేశారు. మండలంలో జరిగిన నష్టాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. మండలంలోని గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అధికారుల వరద సహాయక చర్యలు

వరదలతో మండల కేంద్రంలోని గౌరారంవాగుపై ఇటీవల నిర్మించి కొత్త బ్రిడ్జీ కింద కూరుకుపోయిన భారీ వృక్షాలను, చెత్తను రెండు క్రేన్లతో తొలగించే పనులను శుక్రవారం తహసీల్దార్ ఎం శ్రీనివాసులు, ఎంపీడిఓ శ్రీధర్‌లు చేపట్టారు. బ్రిడ్జీ కింద నుండి భారీగా వరద పొంగిపొర్లడంతో పాటు భారీ వక్షాలు చెత్త వచ్చి ఇరుక్కొవడంతో వరద ముంపు వెనుకకు మళ్లి పాత బ్రిడ్జీ వరకు పోటెత్తడంతో మిరప నారుమల్లు మునగడం, సినిమాహాల్ ప్రాంతం లోని వడ్డెర కాలనీ ముంపుకు గురైన విషయం తెలిసింది. గురువారం ఐటీడీఏ పీఓ అంకిత్ సందర్శించి బ్రిడ్జీ కింద కూరుకుపోయిన చెట్లు, చెత్త పూడిక పను లు యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి తుల రవి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు, ఇంచార్జ ఎంపిడివో పి.శ్రీనివాస్ లను ఆదేశించడంతో శుక్రవారం అధికారులు వరద సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

'మాజీ జడ్పీటీసీ వైకుంఠం' పరామర్శ

మండల కేంద్రంలోని బాధిత కుటుంబాలను మిర్చినారుమల్లు మునిగి తీవ్రంగా నష్టపోయిన రైతులను శుక్రవారం మంగపేట మాజీ జడ్పీటీసీ శిద్దంశెట్టి వైకుంఠం తన అనుచరులతో కలిసి పరామర్శించారు. గౌరారం వాగు కొత్త, పాత బ్రిడ్జీలకు ఎగువ, దిగువన వందలాది ఎకరాల్లో మిరప నారుమల్లు మునిగి సుమారు 2 కోట్ల మేరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత రైతులను, లోతట్టు బాదిత పొద్మూరు, సినిమాహాల్ వడ్డెర కాలనీ, ముస్లీం వాడ బాదితులను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. రైతు బంధు సమితి జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ మండవ రామకష్ణ, మాజీ సింగిల్ విండ్ డైరెక్టర్ ఇంతియాజ్ బుట్టో, పంచాయతీ కార్యదర్శి హీరునాయక్, రైతులు పాల్గొన్నారు.

నాలుగు పునరావాస కేంద్రాలు ఏర్పాటు

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలో రెండుమూడు రోజులుగా కురుస్తున్నభారీ వర్షాలతో పాటు మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతంలోఎగరేసిన భారీ వర్షాలతో పాటు ప్రాజెక్టులన్నిగేట్లు ఎత్తివేశారు. దీంతో అన్నారం చంద్రు పల్లి పలుగుల పూసుకుపెల్లి పెద్దంపేట గ్రామాలలో నీళ్లు చేరాయి. కాగా కాళేశ్వ రంలో 120మందికి అంబటిపెల్లి గ్రామంలో పనరావాసా కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. పెద్దంపేట గ్రామాల చెందిన 37 మందికి పునరావాసం కల్పించినట్టు తాసిల్దార్ మాధవి తెలిపారు. అన్నారంసెంటర్ పెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసినపునరవాస కేంద్రాలకుపలువురిని తరలించామన్నారు.



ములుగులో సహాయక చర్యలు

నవతెలంగాణ-ములుగు

మహారాష్ట్ర, చత్తీస్గఢ్‌ఘడ్ రాష్ట్రాలతోపాటు తెలంగాణలో కురిసిన భారీ వర్షానికి గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తున్నది. రాష్ట్రంలోని కడెం, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోనుంచి భారీగా నీరు విడుదల చేయడంతో జిల్లాలోని కన్నాయి గూడెం సమీపంలోని సమ్మక్క సాగర్ ప్రాజెక్టులోనికి భారీగా నీరు చేరింది. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 83వేల మీటర్లు కాగా ఇప్పటికే 85.32వేల మీటర్ల నీటి ప్రభావం పెరిగింది. దీంతో ప్రాజెక్టు 59 గేట్లు ఎత్తివేసి 14 లక్షల 42 వేల 380 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. దీంతో గోదావరి నది పేరూరు వద్ద శుక్రవారం వరకు 18.230 మీటర్లు, రామన్నగూడెం వద్ద 16.220 మీటర్ల ఎత్తున ఉప్పొంగి ప్రవహిస్తున్నది. రామన్నగూడెం వద్ద అధికారులు అర్ధరాత్రి వరకే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి, అర్ధరాత్రి తర్వాత రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన అధికారులు ముందస్తుగానే ఎటునాగారం మంగపేట వాజేడు వెంకటాపురం మండలాల్లో పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేసి ముంపు గ్రామాల ప్రజలను కేంద్రాలకు తరలించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఎటునాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ పర్యవేక్షిస్తున్నారు. అధికారులు ప్రజలు అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు. పతి మండలంలో ప్రత్యేక అధికారులను నియమించి రాకపోకలు పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు.

వరద మంపు పరిస్థితులపై జెడ్పీ చైర్‌పర్సన్ ఆరా

ఏటూరునాగారం మండలంలోని కొండాయి,దొడ్ల, మాల్యాల వరద బాధిత ప్రాంతాలకు వెళ్తున్న క్రమంలో ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి పస్రా గ్రామంలో ములుగు ఆర్డిఓ సత్యపాల్ రెడ్డిని,రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి,ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ పోరిక గోవిందు నాయక్ లతో కలిసి ప్రాజెక్ట్ నగర్‌లో వరద ప్రభావిత కుటుంబాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వరదల్లో చిక్కుకుపోయిన వారికోసం,ఆహారం అందించడం కోసం హెలికాప్టర్ సేవలను ఏర్పాటు చేయనుందని, ఉప యోగించుకోవాలని అన్నారు. వరదల్లో గల్లంతయిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, పునరావాస కేంద్రాలో వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.





అన్నారం బ్యారేజీను సందర్శించిన జెడ్పీ చైర్మన్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం సరస్వతి బ్యారేజీని శుక్రవారం జడ్పీ చైర్మన్ జక్కుశ్రీహర్షిని రాకేష్ సందర్శించారు. అన్నారం సెంటర్ పెల్లి, కాళేశ్వరం ముంపు ప్రాంతాలను సందర్శించారు. తాసిల్దార్ మాధవి, ఎంపీడీవో రవీంద్రనాథ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దంపేటను సందర్శించిన ఎస్సై,తాసిల్దార్

మహాదేవపురం మండలంలోని పెద్దంపేట బ్రిడ్జిని శుక్రవారం సాయంత్రం తాసిల్దార్ మాధవి, ఎస్సై భవాని సేన సందర్శించారు. బ్రిడ్జి వద్దకు ఎవరు రాకూడదని ఆదేశించారు. మేడిగడ్డ బ్యారేజీ 86 గేట్లు ఎత్తివేశారు. పెద్దంపేట లెంకలగడ్డ గ్రామాలకు వరద నీరు చేరింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. వారికి అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంబట్‌పెళ్లి సర్పంచ్ విలాస్ రావు ఆర్ఐ ఎండి అంకుష్ ఉన్నారు.

తెగిపోయిన రోడ్డులకు మరమ్మతులు

చిట్యాల : మండలంలోని చిట్యాల నుండి పరకాల వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రోడ్డు చిట్యాల గ్రామ శివారు మోడల్ స్కూల్ వద్ద పూర్తిగా తెగిపోయి రాకపోగాలకు అంతరాయం ఏర్పడింది. జెడ్పిటిసి సాగర్ తాసిల్దార్ సుమన్, ఎస్ఐ జె రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య, టౌన్ అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు.

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

మొగుళ్ళపల్లి : మండలంలోని రంగాపురం ఇస్సిపేట గ్రామాల మధ్య గల ఆర్అండ్‌బి రోడ్డు ప్రధాన రహదారి ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రోడ్డు కోతకు గురైంది. ఎస్సై శ్రీధర్, జెడ్పీటీసీ సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు స్పందించి శుక్రవారం జేసిబి సహాయంతో మొరం పోయించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. అనంతరం వారిని వాహన దారులు, గ్రామస్తులు అభినందించారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఐటీడీఏ పిఓ

వాజేడు : గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో వాజేడు మండలంలో గోదావరి వరద క్రమక్రమంగా పెరుగుతోంది. చీకుపల్లి గొల్లగూడెం గ్రామాల మధ్య ఉన్న ఇసుక వాగు వద్ద జాతీయ రహదారిపైకి వరద ముంపు చేరింది. దీతో సుమారు 20గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. అప్రమత్తమైన అధికారులు ముంపు గ్రామాల బాధితుల కొరకు మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ముంపు గ్రామాలైన కడేకల్ సుందరయ్య కాలనీ, గుమ్మడిదొడ్డి గ్రామాలకు చెందిన 467 కుటుంబాలను పునరవాసి కేంద్రాలకు తరలించి భోజనం, వైద్య సదుపాయాలు ఏర్పాట్లు చేశారు. దూలపురం గ్రామంలో వరద ముంపునకు వరుస సుశీల భర్త నర్సింహారావుకు చెందిన ఇల్లు పూర్తిగా నీట మునిగింది. కాగా పునరావాస కేంద్రాలను శుక్రవారం ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ అంకిత్ పరిశీలించారు. మెరుగైన సౌకర్యాలు అందించాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ సర్వర్ పాషా, ఎంపీవో శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.



వరద బాధితుల్ని ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల్లో సర్వస్వం కోల్పోయిన వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మండలం లోని పస్రా, గోవిందరావుపేటలో భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను శుక్రవారం పార్టీ బృందంతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధికంగా గోవిందరావుపేట, పై ప్రాంతంలో 40 సెంటీమీటర్ల వర్షం పడిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వరదలు రావడంతో ప్రజలు కట్టుబట్టలతో బయటకు వచ్చారని పేర్కొన్నారు పస్రా 163 జాతీయ రహదారి పక్కన ఉన్న లాకావత్ బీక్య కుటుంబానికి చెందిన ఐదు తులాల బంగారం, రూ.30 వేలతోపాటు ఇంటి సామాను మొత్తం వరదల్లో కొట్టుకుపోయిందని అన్నారు. మహేందర్ రెడ్డి వెల్డింగ్ షాపు యజమానికి రూ.10 లక్షల నష్టం జరిగిందని, మద్దినేని శ్రీను వంద గొర్లు గడ్డి వాము కొట్టుకుపోయిందని పేర్కొన్నారు. అభ్యుదయ కాలనీలో కొంత భాగం, పస్రా ఎస్సీ వాడ గోవిందరావుపేట దయ్యాలవాగు పక్కన వారు కూడా కట్టు బట్టలతో బయటకు వచ్చారని అన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వే చేసి బాధిత కుటుంబాలకు డబుల్‌లు బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని తక్షణ సాయంగా రూ.25 వేలు, క్వింటా బియ్యం వంట సామాగ్రి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుల పొదిల్లా చిట్టిబాబు, గొంది రాజేష్ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి ,అంబాల మురళి ,కడారి నాగరాజు ముమ్మిడి ఉపేంద్ర చారి చిరు పల్లె జీవన్, సీతారామరాజు, అరుణ్ పిట్టల, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని వరద బాధితుల పునరావాస కేంద్రంలోని బాధితులకు నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అత్యంత పేదరికంలో జన్మించిన నెమలి నర్సయ్య కుమారుడు ఉదయ సాయి కేంద్ర హెూం అఫైర్స్ డిపార్ట్మెంట్‌లో సెంట్రల్ బీసీ వెల్ఫేర్ కమిషన్ ఉద్యోగం చేస్తూ అకాల మరణం చెందడం బాధకరమన్నారు. ఉదయ్‌ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ట్రస్ట్ ఛైర్మన్ నెమలి సమ్మక్క తల్లిదండ్రులు నెమలి నర్సయ్యా, స్వరూప డాక్టర్ నెమలి గాంధీ నెమలి బాలకష్ణ భావన, సాయి ప్రసన్న స్థానిక సర్పంచ్ లావుడియా లక్ష్మీ జోగ నాయక్, ఎంపీటీసీ ఆలూరు శ్రీనివాసరావు, పిఏసిఎస్ డైరెక్టర్ దుడపాక రాజేందర్ మాజీ సర్పంచ్ భూక్య దేవానాయక్, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి ఇండ్లు నేలమట్టం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపురం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి మహాదేవపూర్ కాళేశ్వరం కుదురుపల్లి గ్రామాల్లో నాలుగు ఇండ్లు నేలమట్టమైనట్టు,తాసిల్దార్ మాధవి, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ శుక్రవారం తెలిపారు. మండలంలోని మరింత సమాచారంరావాల్సి ఉందని అన్నారు. బాధితులు తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

వరద బాధితులను పరామర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సీపీఐ(ఎం) వాజేడు మండలం కమిటీ పరిశీలించింది. వరద బాధితులను పరామర్శించింది. పునరావాస కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి నేతలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు.



హెచ్చరికలను దాటిన గోదావరి

లోతట్టు ప్రాంతాల్లో ఏఎస్పీ పరిశీలన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

కొన్ని రోజులుగా నిలకడగా ఉన్న గోదావరి గురువారం అర్ధరాత్రి నుండి ఉధృతంగా వరద గోదావరిలో కలవడంతో గోదావరి ఒకసారిగా పెరుగుతూ వచ్చింది. మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాటు వద్ద శుక్రవారం ఉదయం నాటిక మొదటి ప్రమాద హెచ్చరిక ,రెండవ ప్రమాద హెచ్చరికలను దాటి గోదావరి ప్రవహిస్తుంది. సాయంత్రం నాటికి మూడవ హెచ్చరికకు చేరువలో 16. 230 లకు చేరుకొని గోదావరి ప్రవహిస్తుంది. ఎగవ ప్రాంతాల నుండి వరద ఉధృతి ఇంకా పెరుగుతుండడంతో గోదావరి ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని జల వనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

పునరావాస కేంద్రాలకు వెళ్లాలి : ఏఎస్పీ సంకీర్త్

మండల కేంద్రంలోని ఓడవాడకు సమీపానగల కరకట్ట నుండి గోదావరి వరద వేగంగా ప్రవహిస్తుండడంతో ఏఎస్పి సంకీర్త్ సహాయక బృందాలతో వెళ్లి అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని హెచ్చరికలు చేస్తున్నారు. మానస పెల్లి తోపాటు రాంనగర్, రామన్నగూడెం గ్రామాల ప్రాంతాలను తరలించేందుకు ఏఎస్పి సిబ్బందితో తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. రాత్రులు ప్రజలతో మెలకువతో ఉండి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే 250 మందిని ప్రభుత్వ భవనాలలో ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. కేంద్రాల్లో ఉన్న బాధితులకు భోజన సదుపాయాలను కల్పిస్తున్నారు.

నూతన ఎస్సైగా గట్ల సుధాకర్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల నూతన ఎస్సైగా గట్ల సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై చల్ల రాజు భూపాలపల్లి హెడ్ కోటర్స్ కు బదిలీపై వెళ్లడం జరిగింది. కాగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని మండల ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ, మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు వైద్యశిబిరం

నవతెలంగాణ-హన్మకొండ



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హన్మకొండ సాయి బాబాగుడి ఎదురుగా నివాసం ఉంటున్న దినసరి కూలీల గుడిసెలు నీటమునిగాయి. దీంతో వరద నీటి బాధితులు గుడి దగ్గర ఉన్న పునరావాస కేంద్రంలో తలదాచుకున్నారు. వీరిలో కొందరు అస్వస్థకు గురికాగా రెడ్ క్రాస్ పాలక వర్గం శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి దాదాపు 300 మందికి పిల్లలకు, పెద్దలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి, పిల్లల డాక్టర్ ఎం.శేషుమాదవ్, గైనకాలోజిస్ట్ డాక్టర్ సంధ్యారాణి, రెడ్ క్రాస్ డాక్టర్ జి.కిషన్ రావులు వైద్యపరీక్షలు చేశారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజనాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



భారీ వర్షాలకు నిరాశ్రయులైన సుమారు 800 మంది బాధితులకు శుక్రవారం చాంబర్ఆఫ్కామర్స్ ఆధ్వర్యంలో ఆహారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరంలో గత వారం రోజులుగా నిరంతరంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, కుంటలు తెగి పలు కాలనీలు జలమయమై ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వల్లం పద్మ, పోశాల పద్మ, చాంబర్ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం డ్రైనేజీ.. అప్పుడే కూలిపోయింది...

వేసిన నాలుగు నెలలకే కూలిన డ్రైనేజీ

నాసిరకం పనులని ముందే తెలిపిన 'నవ తెలంగాణ'





నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ ఉపాధి హామీ పథకంలో నాసిరకంగా నిర్మాణం చేసిన ఆత్మకూర్ ఊరు మధ్య కాలువ పోసిన నాలుగు నెలలకే కూలిపోయిన సైడ్ కాలువను చూసిన ప్రజలు ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్పై మండిపడుతున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో నాలుగునెలల క్రితం కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.1.75 లక్షలతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆత్మకూరు పెద్దచెరువు నుండి రాయకుంట వరకు కాకతీయల కాలంలో తీసిన కాలువకు సిమెంటు డ్రైనేజీ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కాంట్రాక్టర్ రమేష్ ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కై నాసిరకంగా పనులు చేస్తున్నారని ముందే పసిగట్టిన 'నవ తెలంగాణ' ఫిబ్రవరి 22న నాసిరకం పనులు చేస్తున్నారన్న కథనాన్ని పాఠకులకు అందించిన విషయం తెలిసినదే. ఈ కథనాన్ని చూసిన ప్రతిపక్షాలు కాంట్రాక్టర్ మరియు ఇంజనీరింగ్ అధికారులపై దుమ్మెత్తి పోసాయి. అయినా కూడా కాంట్రాక్టర్ తీరు మారలేదు.. అధికారులు పట్టించుకోలేదు. ఇసుకకు బదులు స్టోన్డస్ట్ పోసి నాసిరకంగా నిర్మాణం చేయడంతో నాలుగు నెలలు గడవక ముందే సైడ్ డ్రైనేజ్ కూలిపోయింది.ప్రజాధనం వధా చేస్తున్న అధికారుల తీరుపై మండల ప్రజలు మండిపడుతున్నారు. కాకతీయులకాలం నాటి కాలువ నిర్మాణ పనులలో ఇంజనీరింగ్ అధికారులు ముందే చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన పనులు చేస్తే నేడు కూలీది కాదని గ్రామస్తులు అంటున్నారు. అడుగు భాగంలో కూడా 1 ఫీట్కు బదులు 5 నుండి 6 ఇంచులు పోయడం వలన అందులో కూడా డస్ట్ ఎక్కువ సిమెంట్ తక్కువ కలిపి పోయడం వలన డ్రైనేజ్ బిచ్చులుగా ఊడిపోయి దెబ్బతింటుందని ప్రజలచిరకాల వాంఛ మూడునాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందని ప్రజలు అంటున్నారు.కాసులకు కకతి పడ్డ ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పని చేసిన కూడా పట్టించుకోకపోవడం వలనే ఈ నష్టం వాటిల్లిందని గ్రామస్తులు అంటున్నారు. ఇలాంటి నాసిరకం పనులు చేయిస్తున్న ఇంజనీరింగ్ అధికారులను సస్పెండ్ చేయాలని మండల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

'నాగుర్ల'కు టికెట్టుకై నర్సక్కపల్లె ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లెలో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులు అందరూ కలసి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో నాగుర్ల వెంకన్నకు బిఆర్ఎస్ పరకాల టికెట్ కేటాయించాలని కేసీఆర్, కేటీఆర్లకు విజ్ఞప్తి చేస్తూ గ్రామస్తులంతా ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ పిలుపునందుకొని ఉద్యమంలో చేరి ప్రత్యేక తెలంగాణ భావజాలాన్ని పల్లె పల్లెకు తీసుకుపోయి ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా గ్రామ గ్రామాన జండా గద్దెలు నిర్మించి ఉద్యమ స్ఫూర్తి నింపి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతలూగించిన అతి కొద్దిమంది నాయకులలో నాగుర్ల వెంకన్న ముఖ్యులుగా వారు పేర్కొన్నారు. ప్రజలే దేవుళ్లని భావిస్తూ ప్రజా జీవితంలో కొనసాగుతున్న నాగుర్ల వెంకన్న సేవలను గుర్తించి ఈసారి జరిగే ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున నాగుర్ల వెంకన్నకు అవకాశం ఇవ్వాలని కేసీఆర్, కెటిఆర్కు విజ్ఞప్తి చేస్తూ కోరారు. తన సర్వస్వం ధారబోస్తూ ప్రజాసేవలో ఉన్ననాయకుడు, ప్రజలకు కిందిస్థాయి కార్యకర్తలు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు, పారదర్శకంగా, సేవా భావం, సామాజిక స్పృహ కలిగి ప్రజలందరిని కులమతాలకు అతీతంగా సమాన దృష్టితో పాలించే విదంగా ఆలోచనలు చేసే నాయకుడు నాగుర్ల వెంకన్న అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సక్క పల్లి గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా మండలం లోని చౌటపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ కోమి అజ్మీరా, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్లు సందర్శించి పరిశీలించారు. ఈ నేపథ్యంలో వారు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన ఇండ్లు,శిథిలావస్థలో ఉన్న ఇండ్లు గలవారికి ప్రాథమిక పాఠశాల చౌటపల్లిలో పునరావాసం కల్పించారు. ఈ క్రమంలో వారికి ఏర్పాటు చేసిన భోజన వసతి,మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరారపు ఉమ,పంచాయతీ కార్యదర్శి సరితకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఆర్ఐ మంద భారతి, స్థానికులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని పీచరలో మోహర్రం(పీర్లు) పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు సభిక్షంగా ఉండాలని పీరీలకు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గ ముస్లిం సో దరి సోదరులందరికి మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం అని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ మ్యాక రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు జాని, కొలిపాక వెంకటేష్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

ఔసలోని కుంట మత్తడితో జలమయమైన పద్మశాలి కాలనీ

శాశ్వత చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకోలు

నవతెలంగాణ-హసన్పర్తి



గ్రేటర్ 1వ డివిజన్ పరిధి హసన్పర్తి పద్మశాలి కాలనీ సమీపంలోని ఔసలోని కుంట మత్తడితో కాలనీలోకి నీరు చేరి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వస్తే చాలు కాలనీలో వరద చేరడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. గత ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కాలనీని ఏర్పాటు చేసి ఇండ్లను నిర్మించి ఇచ్చింది. ప్రస్తుతం ఆ కాలనీలవాసులు పైన ఉన్న ఔసలోని కుంట మత్తడి ద్వారా వచ్చే వరద నీరుతో ఇబ్బందులు తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన పద్మశాలీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం చూపించి కాలనీవాసులు వరద నీటి ముప్పుకు గురికాకుండా చూడాలని కోరుతున్నారు. కార్పోరేషన్ అధికారులు, ప్రజాప్రతినిదులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

వరద బాధితులకు అండగా ఉంటా : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ/ హనుమకొండ చౌరస్తా

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న వరద బాధితులకు అండగా ఉంటానని ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేయకుండా వరద బాధితులకు భరోసానివ్వాలని ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. ప్రకృతి విపత్తు, అకాల వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 9,10,11,29 డివిజన్ల పరిధిలోని కాకతీయకాలనీ ఫేస్-1, ఫేస్-2, అలంకార్, పెద్దమ్మగడ్డ, రామన్నపేట్, రంగంపేట ముంపు ప్రాంతాల్లో కుడా చైర్మన్ సుందర్రాజ్యాదవ్, జిల్లా కలెక్టర్,

వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన ప్రభుత్వ చీఫ్విప్

మున్సిపల్ కమిషనర్తో కలిసి పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో అవసరమైన చోట ప్రొటెక్షన్ వాల్స్, నాళాల పూడికతీత, నాళాలపై అక్రమణ నిర్మాణాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఫైర్, ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ టీంలతో కలిసి ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

వరద బాధితులకు భరోసానివ్వండి.... రాజకీయం వద్దు

అకాలవర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న నగర ప్రజలకు సహాయక చర్యలు చేపట్టడంలో సహకరించాలని, విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు వద్దని ప్రభుత్వ చీఫ్విప్ ప్రతిపక్షపార్టీలకు చురకలు అంటించారు. వరద బాధితులకు ఆహార పదార్థాలు, నీరు అందజేశారు. రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్న చోట వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు బాధితులను అక్కడికి తరలించామని వివరించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ముంపు బాధితులకు ఆహారం, నీరుఎప్పటికప్పుడు అందిస్తున్నామని వివరించారు. నగరం ముంపు బారిన పడకుండా మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.

ఇప్పటికే సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్లతో మాట్లాడామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం, నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కార్పొరేటర్లు, డిపిఆర్ఓ లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

మరో రెండురోజులు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు అవసరమైన మందులు ఇవ్వాలని, అన్ని ఇండ్లు, వాడలు శానిటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల ను, ఆరోగ్య శిబిరాలను, ఆకస్మికంగా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా గిరి ప్రసాద్ కాలనీలో బస్తీ దవాఖాన, బీఆర్నగర్లో నీట మునిగిన ఇండ్లను, ప్రభుత్వ ప్రాథమిక కరీమాబాద్ పునరావాస కేంద్రాన్ని, బట్టలబజార్ వెంకటేశ్వర గుడిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, సంతోషి మాత గుడి దగ్గర గల కాలనీ లను కలెక్టర్ పరిశీలించి,అక్కడ ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను, ఆరోగ్య సమస్యల గురించి, భోజన వసతుల గురించి, ఆరోగ్య శిబిరాల పనితీరు గురించి అడిగి తెలుసుకొని కలెక్టర్ స్వయంగా మందులు అందజేసారు.

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు రానున్న రెండురోజులు వర్షంకురిసే అవకాశం ఉన్నందున ప్రజ లందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అక్కడ అన్నిరకాల సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశామని, ఎవరికీ ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినట్టయితే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆరోగ్య శిబిరాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల న్నారు. అవసరమైతే త ప్ప బయటికి వెళ్ళవద్దని, ముఖ్యంగా వ్యక్తిగత, పరిస రాల పరిశుభ్రత పాటించాలని కాచి, వేడి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తదితరులు పాల్గొన్నారు.

మైసయ్యనగర్వాసులను ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-మట్టెవాడ





వర్షాల కారణంగా ముంపుకు గురైన ఖిలా వరంగల్ మండలం మైసయ్య నగర్ ప్రజలను శుక్రవారం ఖిలావరంగల్ ఏరియా కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి ప్రభుత్వం మైసయ్యనగర్ వాసులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నలగంటి రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడుస్తున్నప్పటికీ గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటికీ పేదలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. వరంగల్ మైసయ్యనగర్లో గత 30 ఏళ్లగా ఉంటున్నటువంటి కుటుంబాలకు ఇండ్లు ఇవ్వకపోవడం అనేది బాధాకర మని అదేవిధంగా పేదప్రజలకు డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి ప్రజలను ఆదుకో వాలని సీపీఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గత నాలుగు రోజులుగా ఎ డతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మైసయ్య నగర్ లో ఉన్నటువంటి కుటుం బాలు ఇల్లు లేక నీటిలో అల్లాడుతుంటే సీపీఎం వారిని అక్కునచేర్చుకొని శివనగర్ లో ఉన్నటువంటి సిపిఎం పార్టీ ఆఫీసులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇక్కడ స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యే కార్పొరేటర్ స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే వారికి ఇల్లు సౌకర్యం కల్పించి వారికి ప్రస్తుతానికి బియ్యం కూరగాయలను బట్టలను అందివ్వాలని సీపీఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏసీరెడ్డి నగర్లో సివార్డ్లో ఉన్నటువంటి విక్రమ్ గా అనే కుటుంబం ఇల్లు అర్ధరాత్రి కూలిపోయిందని ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న కార్పొరేటర్, తహశీల్దార్కులకు బాధితుల గోడును విన్నవించుకున్నా ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమేవారికి న్యా యం చేయాలని,వరద బాధితులకు ఆహారాన్ని అందివ్వాలని కూడా డిమాండ్ చే సారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు వల్లదాసు దుర్గయ్య, రాధా,నీలక్క, సదానందం, మేఘమాల, రమ, తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాల్లో అన్నివసతుల ఏర్పాటు : మేయర్ సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



పునరావాస కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. వరంగల్ రామన్నపేట వెంకటేశ్వర ఆలయం, రాజశ్రీ గార్డెన్స్, శివనగర్లోని కేపిఎస్ కన్వెన్షన్ హాల్, ఎస్ఆర్ఆర్ తోటలో గల దుర్గ గార్డెన్స్, ఉర్సు కుర్మవాడలోని వెంకటేశ్వర హైస్కూల్ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ఆవాసం పొందుతున్న ప్రజలను కలిసి వారిని ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్లు అండగా ఉన్నామని, ఇక్కడి సమస్యలను వారికి తెలియజేస్తానని ఎవరు అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయని 43పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎన్టీఆర్ నగర్, బిఆర్నగర్, భద్రకాళి ఆలయ ప్రాంత కాలనీవాసులు బయటకు రాకపోవడంవల్ల ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్నారని అర్ధరాత్రి వరకు మంత్రి, ఎమ్మెల్యే అధికారులు వారిని బయటకు తీసుకువచ్చి సమీపంలో ఉన్న పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించడంతోపాటు అల్పాహారం, భోజన సదుపాయాలతో పాటు బ్లాంకెట్లను అందజేశామన్నారు. అంతేకాకుండా ప్రతీకేంద్రంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ మందులను అందజేశారు. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖతో పాటు ప్రజలను కాపాడిన డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలకు ఈ సందర్భం గా మేయర్ కృతజ్ఞతలుతెలిపారు. స్థానిక కార్పొరేటర్ల సహకారంతో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పునరావాస కేంద్రాలకు వెళ్లి తాము సూచించేవరకు ఎవరు ఇళ్లలోకి వెళ్లకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్స, కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామి, మరుపల్ల రవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-హన్మకొండ



జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ ఎస్ఎంహెచ్ గురుకులాల హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పుష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిశ్రిన్సుల్తానా మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం జులైవాడలోని ఎస్టి హాస్టల్స్ ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26న పరకాల పట్టణ కేంద్రంలో ప్రారంభమైన జీపుజాత శుక్రవారం హనుమకొండ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లా కేంద్రంలోని హాస్టల్ వార్డెన్స్ రెగ్యులర్గా విధులకు హాజరుకావడం లేదన్నారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు అంతేకాకుండా విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరైన మౌలిక సదుపాయాలు లేక అద్దె భవనంలో ఉంటున్నారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విచ్చలవిడిగా నాశనం చేసిందన్నారు రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వహిస్తుంది అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదింపాలంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎన్ని సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇదే విద్యార్థులు ఇంటికి పంపుతారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మయూరి శేఖర్, మంద కార్తీక్, పవన్, శ్రవణ్, సందీప్,రాజ్కుమార్ ప్రదీప్లు పాల్గొన్నారు.

పరకాల రూరల్ సిఐగా మల్లేష్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-శాయంపేట

పరకాల రూరల్ సీఐగా డి.మల్లేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతేజార్ గంజ్ సీఐగా పనిచేస్తున్న మల్లేష్ను పరకాల రూరల్ సీఐగా నియమించడంతో శుక్రవారం విధుల్లో చేరారు. సీఐ శ్రీనివాసరావు మల్లేష్ కి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా వీధుల్లో చేరిన సీఐకి ఎస్ఐ డి.దేవేందర్, పోలీసుసిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలి కి శుభాకాంక్షలు తెలిపారు.

వరద బాధితులకు సీపీఎం దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-హన్మకొండ

గత వారం రోజులుగా నగరంలో వర్షాల వల్ల ఆశ్రయం కోల్పోయిన బాధితులకు సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో దుప్పట్ల ను పంపిణీ చేశారు. శుక్రవారం 31, 49 డివిజన్లలో హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటచెరువు, బంధంచెరువు ప్రభుత్వభూమిలో రెండేళ్లుగా గుడిసెలు వేసుకొని జీవనంసాగిస్తున్న పేద, మధ్యతరగతి, దినసరి కూలీలు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో తీవ్రఇబ్బందులు పడ్డారు. వారికి సహకారం అందించాలనే సంకల్పంతో ప్రముఖ డాక్టర్ టి.సుమన్ను సంప్రదించగా కోరగా ఆయన వెంటనే స్పందించి 200 మందికి బేడీషీట్స్ అందించేందుకు సహకారం అందించారన్నారు. డాక్టర్ సుమన్కు సీపీఎం హన్మకొండ సౌత్ మండల పార్టీ తరుపున, గుడిసేవాసుల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యాకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వరదముంపు బాధితుల గోడుపట్టని నేతలు, అధికారులు

సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు టి.ఉప్పలయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హనుమకొండ 56వ డివిజన్లో గోపాలపురం, నవయుగ కాలనీ, టీఎన్జీవోస్ కాలనీలలో నీరుపేదలు వేసుకున్నటువంటి గుడిసెలు వడ్డేపల్లి చెరువు పోసే మత్తడి కాలువ ఉధృతంగా రావడంతో నిరుపేద గుడిసెలు కొట్టుకుపోయినప్పటికీ వరద బాధితులను ఆదుకోవడానికి ప్రజా ప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ అధికారులు, కలెక్టర్, 56వ డివిజన్ కార్పొరేటర్ ఏ ఒక్కరు ముందుకు రాలేదని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పలయ్య, హనుమకొండ వెస్ట్ మండల కార్యదర్శి వీ.వీరన్న నాయక్ అన్నారు. శుక్రవారం ముంపు ప్రాంత బాధితులను పరామర్శించిన అనంతరం ప్రజలందరికి సిపిఎం హనుమకొండ వెస్ట్ మండల కమిటీ ఆదుకొని భోజనాలు వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె రవీందర్, వి.రాజు, బి.ఎన్టీఆర్, కె.రాజేష్, సీపీఎం కమిటీల బృందం పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో పట్టించుకోవడం లేదని వరద బాధితుల ఆగ్రహం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్దచెరువు ఉప్పొంగి వరద నీరు సమీప దళిత కాలనీలోకి వెళ్లడంతో 30 కుటుంబాలను స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య హుటాహుటిన ప్రభుత్వ పాఠశాలలోకి తరలించి పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామానికి చెందిన బొమ్మకంటి పోశాలు 72 మంది నిర్వాసితులకు భోజనం సమకూర్చారు. ఎంపీఓ రంజిత్కుమార్, ఆర్ఐ శరత్కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు నిర్వాసితులకు సదుపాయాలు కల్పించారు. శుక్రవారం సాయంత్రం వరద ఉధతి పూర్తిగా తగ్గిపోవడంతో వారు ఇండ్లలోకి పంపిస్తామని సర్పంచ్ తెలిపారు. మండలంలోని మైలారం, గట్లకానీపర్తి గ్రామాలలో వరద నీరు ఇండ్లలోకి చేరగా పునరావస వసతి పొందిన వారి వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించి ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. మైలారంలో గురువారం మాత్రమే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం వసతి అందించి, అదేరోజు రాత్రికి ఇండ్లకు పంపించి వేశారని, వరదలకు నిత్యావసర వస్తువులు, సామాగ్రి, ఎల్క్ట్రానిక్ వస్తువులు తడిసి చెడిపోగా తమను పట్టించుకునే వారే లేరని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



అకాల వర్షంలో గోకుల్ నగర్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు గట్టు రాజు (37) గురువారం బయటకు వెళ్లి వడ్డేపల్లి మత్తడివాగులో ప్రమాదవశాత్తు పడి కొట్టుకుపోయి మృతిచెందాడు. శుక్రవారం మృతదేహానికి సిపిఎం హనుమకొండ వెస్ట్ మండల కమిటీ టి.ఉప్పలయ్య, వి.వీరన్ననాయక్ మండల కమిటీ సభ్యులు సీపీఎం బృందం నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండ కొత్తకుంటవాగులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు మడికొండ సీఐ వేణు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మృతుడి వయసు 50 ఏళ్ళ ఉంటుందని మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించనందున మతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించామని బంధువులు, కుటుంబసభ్యులు ఉన్నట్లయితే పోలీస్స్టేషన్ 8712685123, 8712685248లలో సంప్రదించాలన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం

నవతెలంగాణ-హన్మకొండ



భారీ వర్షాలతో ఇండ్లలోకి నీరు చేసి ఇబ్బందులు పడుతున్న బాధితుల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ హంటర్రోడ్లోని దీన్దయాళ్నగర్లో సుమారు 350 మందికి ఐడియల్ స్కూల్ ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ అధ్యక్షుడు సయ్యద్ సర్ఫ్రాజుద్దీన్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సయ్యద్ షుజావుద్దీన్ ఫెరోజ్, దానీష్, ఫర్దీన్, లయన్స్ క్లబ్ ఆర్సీ లయన్ సుభాష్, క్లబ్సెక్రటరీ వినోద్ ఆనంద్, ట్రెజరర్ రమేష్బాబు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హసన్పర్తి : గ్రేటర్ 1వ డివిజన్ పరిధి పలువేల్పుల పరిధి ముంపు ప్రాంతాల బాధితులకు రైస్మిల్లర్ పాడి గణపతిరెడ్డి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాలతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు అండగానిలిచి సహాయం చేయడం మానవత్వమన్నారు. దాతలు ముందుకు వచ్చి ముంపుప్రాంత బాధితులను ఆదుకొని సహాయం అందించాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కాజీపేట : మండలంలోని బాపూజీ నగర్కు చెందిన దువ్వ అనసూర్య శుక్రవారం మృతిచెందగా మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు, మడికొండ కాంగ్రెస్ అధ్యక్షులు దువ్వ విజయ్, వనమాల కనపర్తి అధ్యక్షులు మనుపటి రాజు, 45వ డివిజన్ యువ నాయకులు ఇల్లందుల సంతోష్, సదానందం,రాజయ్య,పాము రాజు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-తొర్రూర్రూరల్

త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయా లని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం మండలంలోని అరిపిరాల గ్రామ శివారులో తెగిపోయిన కల్వర్టును అలాగే అమ్మాపురం గ్రామ పరిధిలో ఉన్న మరొక కల్వర్టును పరిశీలించారు. అనంతరం యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి రహదారులను పునరుద్ధరించి ప్రజలకు సౌకర్యాలను మెరుగుపరచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలోతహసీల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో సింగారపు కుమార్, ముద్దం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో పట్టాలిప్పించాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇప్పించాలని మండలంలోని గోపాల్ నగర్ భూసాధన కమిటీ ఆధ్వర్యంలో చిన్నరామచర్ల రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 174 అసైన్డ్ ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసిన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేయాలని సీపీఎం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, కామ్రేడ్ రాఘవులుకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో మోకు కనకారెడ్డి, పర్వతం, నర్సింహులు, బెల్లంకొండ వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలి

జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

గత నాలుగురోజులుగా కురిసిన భారీ వర్షాల వలన, మహబూబాబాద్ జిల్లాలో వందల సంఖ్యలో చెరువుల్లో రాత్రికి రాత్రే చెరువుల నిండి చేపలన్ని బయటికి వెళ్లిపోయి మత్స్యకారులకు తీరని అపార నష్టం వాటిల్లిందని, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అరిపిరాల, వెంకటాపురం, అమ్మాపురం చెరువులను తొర్రూరు మండల అధ్యక్షులు కొత్తూరు రమేష్ ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారీగా కురిసిన వర్షాల వలన జిల్లాలో దాదాపుగా మత్స్యకారులకు సుమారు రూ.25 కోట్ల నుండి 30 కోట్ల నష్టం జరిగిందన్నారు. జిల్లాలో సంబంధిత అధికారులు కలిసి జిల్లాలో నష్టపోయిన నివేదికను తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని జిల్లా అధికారులను కోరారు. మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థికంగా నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం జరిగేలా కోరడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి, అరిపిరాల సొసైటీ అధ్యక్షులు దాసరి దశరథం, ఉపాధ్యక్షులు పులిగుజ్జ సైదులు, కార్యదర్శి రోషం శీను, వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు బల్లం ప్రభాకర్, కనుకుంట్ల ఉప్పల స్వామి, దాసరి సాయిలు, దాసరి సారయ్య, దాసరి సాగర్, పులిగుజ్జ రాజు, కొండ వీరాలు, పులిగుజ్జ పద్మయ్య పులుగుజ్జ సత్యనారాయణ, పులిగుజ్జ సోమనర్సయ్య కొండ ఉపేందర్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తండాకు రాకపోకలు



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని కంఠాయపాలెం గ్రామ శివారు కస్నతండాకు మూడు రోజుల తర్వాత రాకపోకలు జరుగుతున్నాయి. బ్రిడ్జి కింద వరదకు తాటి మొద్దులు అడ్డంగా కొట్టుకొచ్చి వరద నీరు మొత్తం బ్రిడ్జిపై నుండి ప్రమాదకరంగా రావడంతో తండావాసులను మూడు రోజులుగా రాకపోకలు నిలిపివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు వచ్చి పరిశీలించి జెసిబితో మోరిలకు అడ్డంగా ఉన్న మొద్దులను తొలగించి ప్రవాహం మొత్తం మోరిల నుండి పోయే విధంగా చేసి ప్రయాణికులను బ్రిడ్జి నుండి వెళ్లే విధంగా చొరవ తీసుకొని చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు గోసంగి భాస్కర్, ఉపాధ్యక్షులు మొగిలి మల్లేష్, లకిడి శ్రీధర్, ఆవుల ఉపేందర్, డేగ ఉదయ్ కుమార్, గోనె శ్రీను, ఎర్రం రాజు, కస్న తండావాసులు తదితరులు ఉన్నారు.

క్రీడాకారుల ఎంపిక వాయిదా

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న ఆదివారం ఎన్‌టీఆర్ స్టేడియంలో జరగాల్సిన అథ్లెటిక్ క్రీడాకారుల ఎంపిక వర్షం మూలంగా వాయిదా వేసినట్లు మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాస నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా స్థాయి లో 12 సంవత్సరాల పై క్రీడాకారులకు జావెలిన్ త్రో 100మీ, 400మీ పోటీలు వాయిదా వేసినట్లు తెలిపారు. క్రీడాకారుల ఎంపిక వచ్చేనెల ఆగస్ట్ 2న నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్ట్ 7న హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండవ నేషనల్ ఎఎఫ్ఐ జావెలిన్ డే స్పోర్ట్స్ మీట్ కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు (9052670288) సెల్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వైస్ ఎంపీపీ దేవేందర్ విజ్ఞప్తి

నవతెలంగాణ-నర్సింహులపేట

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతుల పంట పొలాల్లో బిజీగా ఉన్నారు. కరెంటు విషయంలో రైతన్నలు కాస్త జాగ్రత్తలు పాటించాలని మండల వైస్ ఎంపీపీ జాటోత్ దేవే ందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతన్నలు వ్యవసాయ మోటార్ల వద్ద తడిగా లేకుండా చూసుకోవాలి, ప్రమాదాల నుండి రక్షించుకోవడానికి మోటార్ల వద్ద తడిగా ఉండకుండా పొడిగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మండల ప్రజలు ఇంటి పరిసరాలలోని వర్షపు నీటిని నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అత్యవసరమైతే పోలీస్, రెవెన్యూ అధికారులను సంప్రదించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఫొటోఉంది.

రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని పెద్దనాగారం, నర్సింహులపేట, జయపురం గ్రామాలలోని ప్రత్తి, మిర్చి నారు మడులను పరిశీలించడం జరిగిందని ఏఇఓ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూప్రస్తుత పరిస్థితులలో వర్షాలు ఎక్కువగా కురు స్తుండడం వలన పంటలలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాల్సిందిగా సూచించారు. అదే విధంగా మిరప నారు నీరు నిలిచి చనిపోయినట్లు కనపడిన యెడల వర్షం తగ్గిన వెంటనే మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కాపర్ యాక్సి క్లోరైడ్ మందును కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.

కొనసాగుతున్న పాకాల వాగు ఉధృతి

నవతెలంగాణ-గూడూరు

గత కొన్ని రోజులుగా కురిసిన అతి భారీ వర్షాలతో పాకాల వాగు వరద ఉధృతి కొనసాగుతూనే ఉంది. దీంతో కేసముద్రం నెక్కొండ మండలాలకు రాకపోకలు స్తంభించాయి. పాకాల చెరువు మత్తడి పోస్తుండడంతో కేసముద్రం, నెక్కొండ మండలాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు సైతం ఇబ్బందులకు గురికాక తప్పలేదు.

పరిస్థితిని ఎప్పటికప్పుడు తహసీల్దార్ ఎం.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, ఎస్సై రాణాప్రతాప్‌లు పర్యవేక్షిస్తున్నారు

పని చేసే చోట అంకితభావంతో ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ఉద్యోగులకు విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పని చేసే చోట అంకిత భావంతో పని చేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ సీహెచ్.శివ లింగయ్య అన్నారు. బదిలీపై కరీంనగర్‌కు వెళ్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పని చేసే చోట అంకితభావంతో పని చేసి అధికారుల మన్ననలు పొందాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ తక్కువ కాలం పని చేసినప్పటికీ చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ప్రతి విభాగం అధికారులు సహకరించారన్నారు. తాను పని చేసిన కాలంలో జిల్లాకు పలు రంగాల్లో జాతీయ విభాగాల్లో గుర్తింపు వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీఆర్‌డీఏ పీడీ



రాంరెడ్డి, డీపీఓ రంగాచారి, జెడ్పీ సీఈఓ వసంత, ఆర్డీఓలు మురళీకృష్ణ, టీఎన్‌జిఓ నాయకులు కోర్నలియస్, కాజా షరీఫ్, పలువురు ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌పై ఇంతటి నిర్లక్ష్యం



సుందరీకరణకు కృషి చేస్తా: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్


రిజర్వాయర్‌ను సుందరీకరణ చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే అవకాశం ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య కారణంగా జరగలేదని, చాలా బాధగా ఉందని, త్వరలోనే నివేదికతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రిజర్వాయర్‌ను సుందరీకరణ చేస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ మత్తడిని పరిశీలించారు. అనంతరం సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని 1.5 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంగల రిజర్వాయర్‌లో భారీ వర్షాలు, ఎగువన ఉన్న మల్లన్న గండి మత్తడి ద్వారా వరదనీరు విపరీతంగా వచ్చి రిజర్వాయర్ కూడా మత్తడి పోస్తున్నదని, కాని రిజర్వాయర్ చూస్తే బాధగా ఉందని, రాజవరం, చాగల్, ఘన్‌పూర్ గ్రామాలను కలుపుతూ ఉన్న రిజర్వాయర్ టూరిస్ట్‌స్పాట్‌గా చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, రిజర్వాయర్ సుందరీకరణ, కట్టపై రోడ్డు, మత్తడి దగ్గర కనెక్టివిటీ, చెట్లతో పచ్చదనం వంటివి చేసే వీలున్నా చేయలేక పోవడం అర్థం కావడం లేదని, మత్తడి దగ్గరికి వెళ్లాలంటే ప్రధానంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతున్నదని, కట్టపై మురికి తుమ్మల విరివిగా ఉండటంతో మత్తడి వరకు పోవడానికి వీలులేని పరిస్థితి నెలకొందని, ప్రజలు జలదృశ్యాన్ని చూసే వీలు లేకుండా ఉన్నదని, కనీస మరమ్మత్తులకై నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్, ఎస్ఈతో మాట్లాడగా ఓఅండ్ఎం ప్రతిపాదనలు పంపించి నిధులు రాగానే ఆపనులు పూర్తి చేస్తామన్నారని తెలిపారు. ఘన్‌పూర్, చాగల్, శివునిపల్లి కలిపి మున్సిపాలిటీ చేయాలని సోడషపల్లి కేటీఆర్ బహిరంగ సభలో అభ్యర్థన మేరకు ఎన్నికలకు ముందే ఈప్రక్రియ జరుగనుందని ధీమా వ్యక్తం చేశారు. వారంరోజులుగా రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గతంలో ఎన్నడూ చూడని రీతిగా ఏడాదిలో నమోదయ్యే పొడవునా వర్షపాతం కేవలం రెండు మూడురోజుల్లోనే నమోదు కావడం, అనేక ప్రాంతాలలో కుంభవృష్టి వర్షం కురవడం, భారత వాతావరణ శాఖ తెలంగాణ రాష్ట్రానికి ముందుగానే రెడ్ అలర్ట్ ప్రకటించడం, రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రజలందరినీ భారీవర్షాలతో క్షేమంగా ఉండాలని సందేశం ఇస్తూనే, ఎక్కడికక్కడ అధికార యంత్రాంగం పునరావాస ఏర్పాట్లతో పాటుగా తగు సౌకర్యాలు కల్పించే చర్యలు చేపడుతున్నారన్నారు. కేవలం ఒక్కరోజే 60 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని, నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లు దాటి వర్షపాతం నమోదయిందని తెలిపారు. వారంరోజులుగా కురిసిన వర్షం, రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందని, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని, ఏవరూ అధైర్యపడొద్దని కేసీఆర్ భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే వెంకన్న సీనియర్ నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, ఎంపీటీసీ రజాక్, సాదం నర్సింహులు, మాజీ ప్రజా ప్రతినిధులు గుర్రం పాతికుమార్, రాజేష్‌నాయక్, ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, మహేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించి, చర్యలు తీసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశించారు. శుక్రవారం చిల్పూర్ మండలంలో పలుగ్రామాల్లో పర్యటించి వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి పలు కుంటలు, చెరువులు, పరిశీలించి,కూలిన ఇండ్లు, పంట నష్టపోయిన బాధితులతో మాట్లాడి, ప్రభుత్వం ఆదుకు ంటుందని భరోసా ఇచ్చారు. మల్లన్నగండి మత్తడి ద్వారా వరదనీరు విపరీతంగా పోతుండటంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పూజలు నిర్వహించారు. చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో కొత్తపల్లికి వెళ్ళే దారిలోని పెద్ద చెరువును స్థానిక ప్రజా ప్రతినిధులు, బుగులు వెంకటేశ్వర ఆలయ చైర్మన్, పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి చెరువును పరిశీలించారు. ఎడతెరపి లేని వర్ష ప్రభావానికి రహదారి పూర్తిగా ధ్వంసమై, పెద్ద మొత్తంలో కోతకు గురై గండిపడి పెద్ద బొరియా ఏర్పడగా, త్వరలోనే పునరుద్ధరణ పనులు చేపట్టి మరమ్మతులు చేయా



లని అధికారులకు ఆదేశించారు. అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ సందర్శించి, మత్తడి పోస్తున్న క్రమంలో నీటి ఉధృతిని పరిశీలించారు. ఈకార్య క్రమంలో ఎంపిపి బొమ్మిశెట్టి సరితాబాలరాజు, కోఆర్డినేటర్ ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, సర్పంచ్ సురేష్‌కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, రమేష్ నాయక్, ఎంపిటిసి గన్ను నర్సింహులు, గుర్రం రాజు, రవీందర్, శ్రీరా ములు, తాటికొండ రమేష్, ప్రసాద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీవీ రాఘవులుకు వినతి పత్రం



నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 24 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో జిల్లా కేంద్రంలో వైష్ణవిగార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జనగామ జిల్లా కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు, జేఏసీ జిల్లా కన్వీనర్లు పగిడిపల్లి మల్లేష్, గూడూరు భాస్కర్, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన 17 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మి కులకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈసందర్భంగా సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, కనీస వేతనం అమలు, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయేందుకు లేఖ రాస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించేంతవరకు పోరాటాన్ని ఐక్యంగా నిర్వహించాలని పట్టుదలతో సమ్మె చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా నాయకులు నారోజు రామచంద్రం రాజు, రామ్‌నారాయణ, బి.కొమురెల్లి, రాజేష్, సత్యనారాయణ టి.యాకూబ్, కృష్ణ, యాకన్న, వెంకన్న, రతన్‌సింగ్, గుర్రం ఆనంద్, లాజర్ బోసు, రాజు, కుంభం రాజు, వివేక్ క్రాంతి, వివిధ మండలాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఝాన్సీరెడ్డి

పోచంపల్లి బాధితులకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ నేత హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నిలుస్తారని టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌లు అన్నారు. ఇటీవల పోచంపల్లి గ్రామానికి చెందిన పిండి యాకయ్య (40), పిండి శ్రీను(35) వరదలో చిక్కుకొని అన్నదమ్ములు మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం బాధిత కుటుంబాలకు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం అందించి గొప్ప మనస్సును చాటుకున్నారు. ఈసందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి ఘటన అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబానికి ఝాన్సీరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో చెరువులన్నీ అలుగులు పోస్తున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని, భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని జోస్యం చెప్పారు. ఈఆరు నెలల కాలం పార్టీ కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌కు కాలం చెల్లిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాగార్జునరెడ్డి, తిరుపతిరెడ్డి, నరేందర్ రెడ్డి, పోచంపల్లి మాజీ సర్పంచ్ కుందూరు మదన్‌మోహన్‌రెడ్డి, తొర్రూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, పెద్దవంగర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, బానోత్ సీతారాంనాయక్, మండల సీనియర్ నాయకులు ముత్యాల పూర్ణచందర్, తోటకూర శ్రీనివాస్, ఎండీ ముక్తార్ పాషా, మండల సోషల్‌మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, రసాల కొమురయ్య, పన్నీర్ వేణు, సుధగాని రాంబాబు, కనుకుంట్ల నరేష్, బాలాజీ, మేడుదుల వెంకన్న, పగిడిపాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల బయ్యారం సీఐగా బాబురావు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-బయ్యారం

గార్ల, బయ్యారం మండలాల సీఐగా శుక్రవారం బాబురావు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సీఐల బది లీలలో భాగంగా రామ గుండంలో విధులు నిర్వహిస్తున్న బాబురావు బయ్యారం సిఐగా బదిలీ అయి వచ్చారు. గత ంలో పని చేస్తున్న సీఐ బాలాజీ బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీక రించిన సిఐ బాబురావుకు ఎస్సై ఉపేందర్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్‌గా రాము నాయక్



నవతెలంగాణ-బయ్యారం

ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా వైస్‌చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన బానోత్ రామునాయక్ నియమితులయ్యారు. తన నియమానికి సహకరించిన ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్, తెలంగాణ ఆదివాసీ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌లకు రాము నాయక్ ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భారీ వర్షాలకు రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ఆకేరువాగుకు పూజలు



నవతెలంగాణ-నర్సింహులపేట

మండలం లోని కౌసల్యదేవిపల్లి బ్రిడ్జి వద్ద భారీ వర్షాలకు ఇరువైపులా దెబ్బ తిన్న రోడ్డును శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరిశీలించారు. అనంతరం గత నాలుగు రోజుల నుండి ఆకేరువాగుపై నుండి నీళ్లు పోవడం వలన బ్రిడ్జి దగ్గర గంగాదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన పాత చెరువు, ఎర్రకాలువ వరద కారణంగా ఒకరిది ఇల్లు కూలిపోగా అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ దాస్‌రోజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో కౌసల్యదేవిపల్లి సర్పంచ్ రామతార, సత్యం, సీనియర్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నరేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వంశీ, వేముల రామ్‌రెడ్డి, అధికారులు తహసీల్దార్ వివేక్, ఎండిఓ సత్యనారాయణరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్‌కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి సన్మానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లాకు అడిషనల్ కలెక్టర్‌గా ప్రఫుల్‌దేశాయ్ విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వారిని వీడ్కోలు సభలో శుక్రవారం నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డి, కార్యదర్శిరొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు కొమ్మరాజుల నర్సింహులు, గ్రామ యూత్‌సభ్యులు గొరిగే రాజులు జ్ఞాపకార్థంగా మెమోంట్ ఇచ్చి శాలువా సన్మానం చేశారు.

స్మశాన వాటిక కంపోస్ట్ యార్డ్ ధ్వంసం

పరిశీలించిన మండల అధికారులు



నవతెలంగాణ-గూడూరు

గత కొన్ని రోజులుగా కురు స్తున్న అతి భారీవర్షాలతో మం డలంలోని కొల్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక, కంపోస్ట్ యార్డ్ పూర్తి స్థాయిలో వరద తాకిడికి కొటుకుపోయింది అంతగాకుండా బీటీ రోడ్డు సైతం వరద తాకిడికి 100 మీటర్లు పూర్తిగా కొట్టుకపోయింది. సమాచారం తెలు సుకున్న అధికారులు తహసీల్దార్ ఎం.అశోక్‌కుమార్, ఎంపీడీవో రోజారాణి, సీఐ ఫణీధర్, ఎస్సై రాణాప్రతాప్, పంచాయతీరాజ్ డీఈ రాజలింగం, ఏఈ యశ్వంత్ శుక్రవారం కొల్లాపురం చేరుకొని పరిశీలించారు. పూర్తిగా ధ్వంసం కావడంతో విష యాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే నిధులు మంజూరు చేసి గ్రామానికి స్మశానవాటిక కాంపోస్ట్ యార్డ్ నిర్మాణానికి సహకరించాలని గ్రామసర్పంచ్ పిన్నింటి సుధాకర్‌రావు కోరారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ-తొర్రూరు

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, ఆయా కుల సంఘాల నాయకులు కృషి చేయా లని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. తొర్రూరు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జగ దీష్‌ను శుక్రవారం బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు తూర్పాటి పాండు ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ మండలాన్ని నేరరహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, అక్రమ కార్యకలాపాలను కట్టడి చేస్తానన్నారు. పోలీస్‌శాఖకు, ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులు, స్థానికులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంఘం నాయకులు కిన్నెర పాండు, పస్తం హుస్సేన్, తూర్పాటి కోటేష్, తూర్పాటి సాయి ముఖేష్, పేర్ల శీను, కిన్నెర గురవయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కూలిన పురాతన బురుజు



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో పురాతన కాలం నాటి కాకతీయులు నిర్మించినట్లు చెబుతున్న బురుజు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. కాకతీయుల కాలంలో గ్రామం మధ్యలో ప్రతి గ్రామంలో దూరం నుండి వచ్చు శత్రువులను తెలుసుకొనుటకు గాను నాడు బురుజును నిర్మించారు. దాదాపు 50 ఫీట్ల ఎత్తుతో చతురస్రాకారంలో మొత్తం రౌతు, మట్టితోనే కట్టిన బురుజు కు మెట్లు మాత్రం నిర్మించలేదు. ఏది ఏమైనా గ్రామంలో బురుజు స్ఫూర్తి దాయకంగా గ్రామానికి అందంగా ఉండేదని ప్రజలు అనుకుంటున్నారు.

నూతన ఎస్సైగా శ్రావణ్

నవతెలంగాణ-దేవరుప్పుల

నూతన ఎస్సైగా కె.శ్రావణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమే నని అందరూ కలిసి కట్టుగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయా లన్నారు. అదేవిధంగా ఇక్కడ పనిచేసిన ఎస్సై ఎం.రమే ష్‌నాయక్ బదిలీపై పరకాల పోలీస్ స్టేషన్ కు వెళ్లారు.

ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మీదుగా నడిచే రద్దు అయిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని కాంగ్రెస్ అనుబంధం ఎస్టీసెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్ డిమాండ్ చేశారు శుక్రవారం మహాభూమాంబ రైల్వే స్టేషన్‌లో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహబూబాబాద్, కేసముద్రం కొత్త రైళ్లను ప్రజల సౌకర్యార్థం కొత్త రైళ్లకు ఆల్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు కొత్త రైళ్లను అపడం కాకుండా ఉన్న రైళ్లను రద్దు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు నెలల క్రితం రద్దు చేసిన భద్రాచలం రోడ్ నుండి నడిచే సింగరేణి ప్యాసింజర్ రైలు , కాజీపేట నుండి విజయవాడ కు వెళ్లే పుష్‌పుల్ ప్యాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు ప్యాసింజర్ రైళ్లు రద్దు కావడం వల్ల మహబూబాబాద్, కేసముద్రం నెక్కొండ, గార్ల, డోర్నకల్, ఖమ్మం జిల్లాకు వెళ్ళే రోజు వారి కార్మికులు, ఉద్యోగులు వ్యాపారులు, చదువుకునే విద్యార్థులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మళ్ళీ యధావిధిగా రైళ్లను కొనసాగించాలని మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మాస్టర్‌ను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ , మాజీ జెడ్పీటీసీ జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు , ఎస్టీ టీ సెల్ టౌన్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, గుగులోత్ నరేష్‌నాయక్, ధారవత్ రవినాయక్ , అశోక్ గుగులోత్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 29 జూలై 2023

ఎంపీటీసీ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పరామర్శ



నవతెలంగాణ-వేలేరు

వేలేరు సీనియర్ నాయకులు, ఎంపిటిసి బత్తుల జ్యోతి భర్త బత్తుల నిరంజన్ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఎంపిటిసి బత్తుల జ్యోతి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. బాదిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కార్యక్రమంలో ఎంపిపి సమ్మిరెడ్డి , జెడ్పిటిసి చాడ సరిత, సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు కాయిత మాధవ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు మరిజే నరసింహారావు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏసిపి, సీఐలను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూర్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఆత్మకూర్ సిఐ రవిరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్, సర్పంచులఫోరం మండల అధ్యక్షులు సావురే కమల రాజేశ్వరరావు, బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు వేముల నవీన్ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారగా శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ అధికారులు కోరారు.

ఉద్యమకారుడికి కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు అక్కల సాంబయ్య మృతి చెందగా మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండా,కండువాకప్పి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, ఏఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,మాజీ జెడ్పిటిసి లునావత్ కమల పంతులు, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు,జూలపల్లి దేవేందర్ రావు,గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్,నాయకులు ఎస్కే మహమ్మద్ అలీ, దొనికి కొమురయ్య, జంగిలి బాబు, బండి సాయిలు, యాకచారి తదితరులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



నవతెలంగాణ-పర్వతగిరి

గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం మండలం లోని ఏనుగల్ క్లస్టర్ పరిధిలో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. నేరుగా రైతులనుఅడిగి తెలుసుకున్నారు.అనంతరం వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ మండలం లోని ఆయా గ్రామాల్లో పంటలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు పత్తి,వరి పంటలు ప్రారంభ దశలోనే వున్నందున వరదకు ఏమి నష్టం జరుగలేదని తెలిపారు.అలాగే పత్తి పంట వర్షాలకు జాలుపట్టి ఎర్రబడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.ఇవి వర్షాలు తగ్గితే మళ్ళీ పంటలు కోలుకుంటాయని తగిన మోతాదులో సేంద్రీయ ఎరువులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎడి వి.సురేష్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి తిరునగరి ప్రశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి సౌరపు రాకేష్ రైతులు పాల్గొన్నారు.

అర్చక సంఘం అధ్యక్షుడిగా గణేష్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దూప దీప నైవేద్య అర్చక సంఘము నూతన కార్యవర్గం అధ్యక్షులుగా సిద్ధాంతి గణేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో అర్చక సంఘం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సముద్రాల సంపద ఆచార్య, కోశాధికారిగా రవికుమార్, కార్యద ర్శి ప్రచార కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, గౌరాధ్యక్షులుగా సిద్ధాంతి రేణుక స్వామి, గౌరవ సలహాదారుగా కాపర్తి సాంబశివుడు, సలహాదారుగా శ్రీనివాస్ శర్మ , వీరందరినీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిద్ధాంతి గణేష్ మా ట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలను ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత మేర పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

నీరు నిల్వలేకుండా చూసుకోవాలి : ఏవో



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో పత్తి సాగు చేసే రైతుల చేనులలో నీళ్ల నిలువ లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దబ్బీర్‌పేట గ్రామంలో పత్తిసాగుచేసే రైతుల చేనులో వారు శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం వారు పత్తి సాగు చేసే రైతులకు తగు సూచనలు చేశారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తిచేనులలో అధిక నీరు నిల్వలేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పత్తి చేనులలో చిన్న కాలువలు ద్వారా నీళ్లను బయటికి పంపించాలని అన్నారు. పత్తి చేనులో నీళ్ల నిలువ ఉండడం వలన పత్తి మొక్కలకు వివిధరకాల తెగులు సోకిమొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.వర్షం తగ్గిన పిదప, మొక్కల వేళ్ళు అచేతనంగా ఉండి పోషకాలు తీసుకోనటువంటి స్థితిలో ఉంటాయి కనుక, 19:19:19(నత్రజని: భాస్వరం:పొటాష్) 5గ్రాములు /ఒక లీటర్‌కి కలిపి పిచికారి చేసుకోవాలి సూచించారు. పత్తి చేనులో ఆకుపచ్చ తెగుళ్ల నివారణకు కార్బెండజీం మంకోజెబ్ (సాఫ్ పౌడి)...2గ్రా/ ఒక లీటరుకు కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ సందర్భనలో ఏఈఓ సంతోష్, నాగరాణి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

గ్రామంలో తక్షణ సమస్యల పరిష్కార చర్యలు



నవతెలంగాణ-నడికూడ

గతకొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నడికూడ మండలంలోని పెద్ద చెరువుకు గండి పడింది. గ్రామసర్పంచ్ ఊర రవీందర్‌రావు తక్షణమే స్పందించి చెరువుకు పడిన గండిని జెసిబి అలాగే లెవెల్ బ్లేడ్ సహాయంతో పూడ్చివేయించారు. ఈ చెరువు కు గండి పడడం వల్ల దాదాపు 400 ఎకరాలు కోతకు గురైనట్లు సర్పంచ్ తెలిపారు. తక్షణమే స్పందించి గండిని పూడిపించినందుకు గ్రామస్తులు అందరూ సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిన్నెర మణి, బిఆర్ఎస్ నాయకులు గొడిశాల రంజిత్, తాళ్ల వంశీ, ముదిరాజ్ సంఘము అధ్యక్షుడు తాళ్ల శ్యామ్ రాజ్, కిన్నెర అంజి తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగర్ మాటు చెరువుకు పొంచి ఉన్న ప్రమాదం

అప్రమత్తమైన గ్రామస్తులు....చర్యలు తీసుకోవాలని ఆందోళన

ఘటన స్థలాన్ని పరిశీలించిన ఐబీ అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని అనంతసాగర్ మాటు చెరువు ప్రమాదపుటంచుకు చేరుకుంది. అప్రమత్తమైన గ్రామస్తులు సంబంధిత రెవెన్యూ, ఐబీ అధికారులకు సమాచారం అందించారు. ప్రమాదపుటంచుల్లో ఉన్న మాటు చెరువు మరమ్మత్తుకు తక్షణ చర్యలు తీసుకొని ఆదుకోవాలని ఆయకట్టు రైతులు సంబంధిత అధికారులను వేడుకున్నారు. స్థానిక తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావు తక్షణమే స్పందించి ఐబీ అధికారులకు సమాచారం అందించారు. మాటు చెరువు పరిస్థితిని పరిశీలించి ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాలని ఐబీ అధికారులను కోరారు. వెంటనే సంబంధిత ఐబీతో పాటు ఏఈ శ్రీనివాస్ వెంటనే అనంతసాగర్ చేరుకొని అనంతసాగర్ పరిధిలోని మాటు చెరువును పరిశీలించారు. తక్షణమే మరమ్మత్తు చేసేందుకు అంచనా వేసి చర్యలు తీసుకుంటామని ఆయకట్ట రైతులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు, ఆయకట్టు రైతులు సంబంధిత అధికారులకు చెరువు పరిస్థితిని వివరించారు. ప్రమాదానికి గురయ్యే ప్రమాదమున్న ప్రాంతాలను వారికి వివరించారు. ఈ విషయంపై సంబంధిత ఐబీ ఏఈ శ్రీనివాస్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైన ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మాటు చెరువు ప్రమాద పరిస్థితిని అంచనా వేసి నివారణ చర్యలు తీసుకుంటారో లేదోనని ఆయకట్టు రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.



అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ

జిల్లాలో రెండు రోజులపాటు భారీనుండి అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం వర్షాల నేపథ్యంలో కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి హంటర్ రోడ్డు పరిసర ప్రాంతాల లో పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇవాళ రేపు రెండు రోజులపాటు వర్షంపడే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవరు కూడా తమ ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు.శిథిలావస్థలో ఉన్న గృహాల నుండి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని, రెండు రోజులపాటు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మురికి కాలువల గుండా నీరు సాఫీగా ప్రవహించేలా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి అందులో ఉన్న నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మున్సిపాలిటీ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్న జాగ్రత్తగా చేపట్టాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో చెరువులు పొంగిపొర్లుతున్నందున రోడ్లపై నుంచిఉధృతంగా నీరు ప్రవహించే ప్రాంతాలలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి పాదచారులు, వాహనదారులు దాటకుండా రెవెన్యూ పోలీస్ సిబ్బంది 24 గంటలు కాపలాగా ఉండాలని సూచించారు.

అన్ని గ్రామాలలో దండోరా నిర్వహించి ప్రజలు తమ ఇండ్ల నుండి బయటకు రాకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్‌శాఖతో పాటు రెవెన్యూ పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షాల కారణంగా ప్రమాదాలను నివారించాలని ఇరిగేషన్ అధిక అధికారులందరూ గ్రామాల్లో తిరిగి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటూ ప్రజలు, పశువుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో నిరంతరాయంగా పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహేందర్ జీ, ఏ సి పి కిరణ్ కుమార్, సుబెదరి సి ఐ షు కూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అధైర్యపడవద్దు అండగా ఉంటాం : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికూడ

గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నడికూడ మండలం నార్లాపూర్, కంఠాత్మకూరు గ్రామాల్లో వరద ముంచెత్తి భీభత్సం సృష్టించగా శుక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయా గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వరద తీవ్రతకు దెబ్బతిన్న ఇండ్లను, రోడ్లను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రతకు ఇండ్లలోకి నీరుచేరిన తీరును చూసి చాలా బాధాకరంగా ఉందన్నారు. బాధితులకు వెంటనే పునరావాసం కల్పించాలని అధికారులకు సూచించారు. ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, సర్పంచ్ నీల సమ్మయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ వంగ లక్ష్మీ రాజేందర్, నాయకులు జైపాల్ రెడ్డి, నాగిరెడ్డి, బిక్షపతి, వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు అనిల్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ మహేందర్, సంబంధి త అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెగిన రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో వరద తీవ్రతకు తెగిపోయిన రోడ్డును పరిశీలించారు. అనంతరం నార్లాపూర్ నుండి వెంకటేశ్వర్లపల్లి గ్రామాల మధ్యలో వరద తీవ్రతకు పూర్తిగా తెగిపోయిన రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. వరద తీవ్రతకు రోడ్డు పూర్తిగా తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే నూతన రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ధర్మారెడ్డి హామీ ఇచ్చారు.

భారీ వర్షాల బీభత్సం ...తెగిన కొత్తకుంట చెరువు కట్ట





నవతెలంగాణ-శాయంపేట

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల బీభత్సాలకు ప్రజాజీవనం స్తంభించి పోగా, పంట చేలు నీటితో నిండి చెరువులను తలపించాయి. మండలం లోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టులో 24 ఫీట్ల నీటిమట్టం చేరి నిండుకుండలా మారింది. పత్తిపాక గ్రామంలోని మాందాటి వీరమల్లు పంటక్షేత్రంలో ఇసుక మేటలు వేసి రాళ్లతో దర్శనమిస్తుంది. మండలంలోని గంగిరేనిగూడెం గ్రామంలోని 32 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న కొత్తకుంట చెరువు కట్ట తెగిపోవడంతో చెరువులో చుక్క నీరు లేకుండా పోయింది. 50 ఎకరాల ఆయకట్టు సాగే చెరువులో నీరు లేకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు ఎలా చేయాలని మదన పడుతున్నారు. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి సమీపంలో భారీ వృక్షాలు రోడ్డుపై నేల వాడడంతో కాంగ్రెస్ యూత్ నాయకుడు సాదు నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ సహాయంతో జెసిబితో చెట్లను రోడ్డుపై నుండి తొలగించారు. పెద్దకోడపాక నుండి పరకాల హైవేకి వెళ్లే దారిలో వర్షాలకు రోడ్డుపూర్తిగా దెబ్బతింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గొల్లపల్లి గ్రామంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం వైద్య అధికారి డాక్టర్ కె శశి కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 60 మందికి పైగా ఓపి సేవలు అందించారు. జ్వరాలు ఏర్పడిన వారి రక్తాన్ని సేకరించి పరీక్షలకు పంపించారు. అనంతరం డాక్టర్ శశి కుమార్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ఇతర వ్యాధులు రాకుండా చుట్టూ ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని,దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా దోమతెరలను ఉపయోగించాలని, వారంలో ఒకరోజు ఫ్రైడే డ్రైడేగా పాటించి ఇంటిని శుభ్రపరచుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జి దామోదర్ రెడ్డి, పల్లె దావకాన డాక్టర్ కె నగేష్, వైద్య సిబ్బంది పి సరిత, కె.దివ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల స్పందన అభినందనీయం



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రకృతి వైపరిత్యాలపై పోలీసుల స్పందన అభినందనీయ మని పెంబర్తి సర్పంచ్ జోరుక పూల అన్నారు. మండలంలోని పెంబర్తిలో వర్ష ప్రభావంతో నేల కూలిన బాధిత కుటుంబాలను కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు పరామర్శించి ధైర్యం చెప్పారు. బాదిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగాసర్పంచ్ జోరుక పూల మాట్లాడుతూ ప్రకృతి వైపరి త్యాలతో నిరాశ్రయులైన బాదిత కుటుంబాలను ఆదుకోవడంలో పోలీసు శాఖ పనితీరు హర్షణీయమన్నారు. అనంతరం బాదిత కనకలక్ష్మీ కుటుంబానికి నిత్యావ సర సరుకులు అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూల వెంట ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సైలు అశోక్, సురేష్, కారోబార్ చాతళ్ల సదానందం, ఉపసర్పంచ్ సునీల్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, కొయ్యడ గోపి కృష్ణ, రాజు తదితరులున్నారు.

వరద ముంపు బాదితులకు అండగా నిలుస్తాం

కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ష ప్రభావంతో నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకుంటామని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు అన్నారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి అంబేద్కర్ నగర్‌లో ఇండ్లు కూలి నిరాశ్రయులైన బాధితులు ఇమ్మడి భాగ్యలక్ష్మీ, మేకల ఆనందం, మేకల సుక్కమ్మ, కుటుంబాలను కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు, తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ డివిజన్‌అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దాతలు ఏజే పెడల్స్ బైక్ షోరూం ఎలిశాల జయంత్ కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్‌ల చేతుల మీదుగా 25 బాదిత కుటుంబాలకుబియ్యం, నిత్యావసర వస్తువులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్‌సెక్టర్ తుమ్మ గోపి, ఎస్సైలు సురేష్, అశోక్ కుమార్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు బోడ యుగంధర్, మేకల యుగంధర్, వర్ధన్నపేట నియోజకవర్గ జాగృతి అధ్యక్షులు మేకల రాజేందర్, ఉపాధ్యక్షులు ఆరేపల్లి శ్రావణ్, ఆరేపల్లి చిన్న, మేకల వేణుగోపాల్, జన్ను మధు, మేకల రాకేష్, ఆరేపల్లి సందీప్, గొర్రె ప్రణయ్, మేకల వినయ్ తదితరులుపాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమ్మెతో అస్తవ్యస్థంగా గ్రామాలు





నవతెలంగాణ-వేలేరు

రాష్ట్రవ్యాప్తంగా 23రోజులుగా గ్రామ పంచాయతీల సిబ్బంది చేస్తున్న సమ్మెలో భాగంగా మండలకేంద్రం వేలేరులోని అమరవీరుల స్తూపం వద్ద మండ లంలోని వివిధ గ్రామ పంచాయతీల సిబ్బంది శుక్రవారం సమ్మె చేసారు. సమ్మెలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే జిపికార్మికులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. విధినిర్వాహణలో మరణించిన కుటుంబాలకు పదిలక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు.

కార్యక్రమంలో మండల అద్యక్షులు నోముల రమేశ్, ఉపాధ్యక్షులు మ్యాక వెంకటేశ్, గౌరవ అద్యక్షులు చింతల సాంబయ్య, కార్యదర్శి ఏనుట్ల వీరన్న , కారోబార్లు లింగం, జగన్, వివిధ గ్రామాల పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్తా, పిచ్చి మొక్కలు

మండల కేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలలో మోరీల చుట్టూ గడ్డి తో పట్టు చెత్తా చెదారం పేరుకుపోయిన పరిస్థితి ఉంది. అసలే ఎడతెరపిలేని వర్షాలు దానితోపాటు గడ్డి పేరుకుపోవడంతో దోమలు స్వైర్య విహారం చెంది విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది.

గామపంచాయతీ కార్మికుల బిక్షాటన

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను చిన్న చూపు చూస్తుందని శుక్రవారం మండల కేంద్రంలో డప్పు చప్పులతో బిక్షాటన చేసి నిరసన తెలిపిన మండల పంచాయతీ కార్మికులు. గ్రామాన్ని శుభ్రం చేసే పంచాయతీ కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 23 రోజుల నుండి నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ పట్టించుకోకుండా కార్మికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు యాకుబ్ పాషా అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర జేఏసీ కమిటీని చర్చలకు పిలిపించి పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్మి కుల కోరికలను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో సమ్మెళనం ఉదతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికులు వెంకటేశ్వర్లు, రాజకుమార్, రామచంద్రు, తరుణ్, వెంకటస్వామి, బ్రహ్మయ్య, బాబు, సుదర్శన్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి

ఐనవోలు : తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ ఐనవోలు మండల అధ్యక్షులు కొత్తూరి ఏశోబు, గ్రామశాఖ అధ్యక్షులు కొండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మె 24రోజులకు చేరుకుంది. 24రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా ప్రధానకార్యదర్శి గబ్బెట యాకయ్య డిమాండ్ చేశారు. ఈనెల 31న సోమవారం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కల సుఖేందర్, బరిగెల మల్లేష్ మాదాసి కొమరమ్మ,మాదాసి కోమల మాదాసి నితిన్ పాల్గొన్నారు.

నాణ్యతా లోపంతో కూలిన ప్రహరీ గోడ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గుండ్లపహాడ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గోదముల నిర్మాణం, గోధుమల చుట్టూ నిర్మించే ప్రహరీగోడల నిర్మాణం నాణ్యతలోపంతో శుక్రవారం పూర్తిగా ధ్వంసమైంది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్న కట్టడాలు పనులు పూర్తికాకముందే కూలిపోవడం ఏంటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అర్శనపల్లిలోని గోదాముల చుట్టూ నిర్మించిన ప్రహరి గోడ పూర్తిగా కూలిపోయిన సంఘటన జరిగింది. ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తందారులు ఇష్టారాజ్యంగా పనులు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్మిస్తున్న కట్టడాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

రహదారికి మరమ్మత్తులు



నవతెలంగాణ-పర్వతగిరి

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం వలన కల్లెడ గ్రామానికి మూడు వైపుల నుండి ప్రమాదం పొంచి ఉన్న సందర్భంగా బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కల్లెడ చెరువు చిన్నతూము దగ్గర గండి పెట్టారు. దీంతో కల్లెడ, బూర్గుమళ్ళ గ్రామాల మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడడం వలన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. శుక్రవారం జేసీబీసహాయంతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ గండి పెట్టడమూలంగా రైతు పూర్ణచందర్ రావు అనే రైతుకు జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోమి అజ్మీరా, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఎంపీడీవో సంతోష్‌కుమార్, సర్పంచ్ సంపెల్లి శోభ పరమేశ్వర్ రావు, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎన్నమనేని మనోజ్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచి, ప్రత్యేక అధికారి ఉన్నా లేనట్టే..

ఆత్మకూరులో పందుల బెడద అంటూ సోషల్ మీడియాలో వైరల్

భయభ్రాంతులకు గురవుతున్న మహిళలు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రానికి ఉపసర్పంచ్, ప్రత్యేక అధికారి ఉన్నలేనట్టేనని పందులు మహిళలను కరుస్తున్నా కూడా పట్టించుకోకపోవడంపై ఆవేదనకు గురైన ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పందులు తిరుగుతున్న వీడియోను తీసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నాడు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పందులు ఇండ్లలో తిరిగే వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. పందులురెడ్డి కాలనీలో ఉంటూ మహిళలను కరుస్తున్న కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఆత్మకూరులో ఉపసర్పంచ్, ప్రత్యేక అధికారి ఉన్న పలుమార్లు వారి దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో ఆవేదనతో వీడియోను వైరల్ చేశారు. ఆ వీడియోలో ఆ వ్యక్తి మాట్లాడుతూ రాముడు లేని అయోధ్యగా ఆత్మకూరు మారిందని ఉపసర్పంచి ఉన్నా లేనట్లేనని, ప్రత్యేక అధికారి పట్టించుకోడని విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి పందులను గ్రామంలో తిరగకుండా చూడాలని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో చూసిన ప్రతి ఒక్కరు కోరుతున్నారు.

మచ్చర్లయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామ శివారులోని మాచర్లయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని శ్రీ మత్స్యగిరిస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాయంపేట మాచర్లయ్య గుట్టపై ఇటీవల కురిసిన భారీవర్షాలకు జలపాతాలు ఏర్పడడంతో గ్రామస్తులు తండోపతండాలుగా వెళ్లి సందర్శించి వీక్షిస్తున్నారు. శ్రీ మత్స్యగిరిస్వామి ఆలయం పక్క నే జలపాతాలు పొస్తుండడంతో స్వామివారి ఆశీస్సులతో ప్రజలు గుట్ట వద్దకు వస్తూ కనుల విందు చేస్తున్న దృశ్యాలను వీక్షిస్తున్నారు. కనివిని ఎరుగని రీతిలో పోస్తున్న అందమైన జలపాతాలు మాచర్లయ్య గుట్టపై వస్తున్నాయని సమాచారం తెలియడంతో యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో చూడడానికి తరలివచ్చిస్తున్నారు. మాచర్లయ్య గుట్టపై వెలసిన స్వ యంభూ శ్రీమత్స్యగిరి స్వామి పక్కనే జలదారులు ప్రజలను ఆకట్టుకుంటు న్నా యని, ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని శ్రీ మచ్చ గిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గండ్రజ్యోతి, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

బాధితులు అధైర్య పడవద్దు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయిన ఇండ్లు, శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లను స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఆమడగాని రాజుయాదవ్ శురవారం పరిశీలించి బాధితులు అధైర్య పడొద్దని వారికి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మాజీ ఎంపీపీ వలందాసు రంగయ్య, దుర్గారావు, జేఎల్ఎం రవి చిన్న రంగయ్య, నాగరాజు, చిన్ని, రాజు, ప్రశాంత్, విజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైల్వే డీఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వేసబ్ డివిజన్ రైల్వేడిఎస్పీగా శ్రీని వాస రావు స్థానిక కార్యాల యంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కాజీపేట రైల్వే డిఎస్పీగా విధులు నిర్వహించిన మల్లారెడ్డి ఇటీవల అసిస్టెంట్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఆస్థానం ఖాళీ కావడంతో సికింద్రాబాద్ కాచిగూడలో రైల్వే డిఎస్పీగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు రైల్వే అధికారులు కాజీపేటకు బదిలీ చేశారు. దీంతో ఆయన శుక్రవారం కాజీపేట రైల్వే డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

కాజీపేట రై ల్వే సబ్ డివిజన్ పరిధిలోని జీఆర్పి సిబ్బంది, ఆయనకు పుష్పం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో, రైలులో నేరాలు జరుగకుండా చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట జీఆర్పి రామ్మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో న్యూశాయంపేట

పట్టణ ప్రకృతివనం జాడలేదు

కానరాని పచ్చదనం పరిశుభ్రత

31వ డివిజన్‌లో కానరాని పట్టణ ప్రగతి



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్,మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ లు ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన పల్లె ప్రగతి ద్వారా రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి సాధించి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా అవతరించింది. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలు 20 ప్రకటిస్తే అందులో 19 తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలే సాధించాయి అదే స్ఫూర్తితో పట్టణాలు కూడా అభివద్ధి సాధించాలానే లక్ష్యంతో 2020 ఫిబ్రవరి 24 న పట్టణ ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . తెలంగాణ పట్టణాల్లో పచ్చదనం పరిశుభ్రత పెంచడం పట్టణాల ప్రగతి ప్రణాళిక రూపొందించడం లక్ష్యంగా పట్టణ ప్రగతి మంచి ఒరవడి కావాలని ప్రభుత్వం ఆశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించారు. డివిజన్ల వారీగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కషి చేస్తున్నారు.

పట్టణ ప్రగతిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు..

అన్ని పట్టణాల్లో దళిత వాడల నుండి కార్యక్రమం కావాలి, అన్ని పట్టణాల్లో వార్డుల్లో తిరిగి ఆయా వార్డుల అవసరాల మేరకు పట్టణ ప్రగతిలో ప్రణాళిక రూపొందించుకోవాలి, కార్యక్రమం మొదటి రోజున కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ప్రత్యే క అధికారుల ఆధ్వర్యంలో పట్టణంలో పచ్చదనం పంచడానికి హరిత ప్రణాళిక రూపొందించాలి ఏ వార్డులో ఎన్ని మొక్కలు ఎక్కడ నాటాలో నిర్ధారించుకోవాలి, ఖాళీ స్థలాలు పార్కులు నీటి వనతులు ఉన్న ప్రాంతాలు నర్సరీలు ఏర్పాటు చేయాలి వార్డుల్లో ఉండే శిధిలమైన భవనాలను తొలగించాలి, చెత్తాచెదారంతో నిండిన మురికి కాలువలను శుభ్రం చేయాలి, చెత్త సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి, మురికి గుంటలను గుర్తించి వెంటనే పూడ్చాలి ప్రతి వారం యాంటీ లార్వెల్‌బాల్స్ దోమల నివారణ మందు చల్లాలి, వీధులు కూడలలో ముళ్ళ పొదలు తొలగించి వాటి స్థానంలో మొక్కలు పెంచాలి, స్మశానవాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలు గుర్తించాలి, పాత స్మశాన వాటికన్న అభివద్ధి చేయాలి, సమీకత మార్కెట్లస్థాపనకు అవసరమైన స్థలాలు గుర్తించాలి ,పార్కులు క్రీడాస్థలాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించాలి,ప్రభుత్వం తెచ్చిన కొత్త మున్సిపల్ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇంకా ఆయా పట్టణాల్లో డివిజన్లోని సమస్యలను గుర్తించి పట్టణ ప్రగతి ద్వారా పూర్తిచేయాలనేది ప్రభుత్వ లక్ష్యం..

31వ డివిజన్ న్యూ శాయంపేటలో కానరాని పట్టణ ప్రగతి..

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధి లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతం దశాబ్దాల క్రితమే గ్రేటర్ మున్సిపల్ లో విలీనమైంది అంటే ఎవ్వరూ నమ్మరు. పల్లె ప్రగతి ద్వారా మారుమూల ప్రాంతాల్లో ఉన్న పల్లెలు సైతం విశాలమైన రోడ్లతో పల్లె ప్రకతి వనం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ , క్రీడాస్థలాలతో అభివద్ధి సాధించి దేశస్థాయిలో అవార్డులు సాధిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నడి బొడ్డున ఉన్న న్యూ శాయంపేట ప్రాంతంలో జిల్లా కలెక్టర్ గారి ప్రభుత్వ, ప్రజా ప్రతినిధులు గాని ఒక్కసారి పర్యటిస్తే ఏం సమాధానం చెబుతారో వారినే అడగాలి. జిల్లాలో ఎంతో ఆర్భాటంగా పట్టణ ప్రగతి కార్యక్రమం ఇప్పటివరకు నాలుగు విడతలుగా జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 200 కోట్లకు పైగా పట్టణ ప్రగతి నిధులు ఖర్చు చేశామని అధికారులు చెప్తున్నారు. కానీ న్యూ శాయంపేట ప్రాంతంలో పట్టణ ప్రగతి జాడ కనిపించదు ఇంతవరకు ఈ ప్రాంతంలో పట్టణ పకతి వనం లేదు, పచ్చతనం పరిశుభ్రత ఊసే లేదు, బొడ్రాయి దగ్గర ఉన్న స్మశాన వాటికకు అభివద్ధి చేస్తామని ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు కానీ ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నట్లుగా ఈ రెండు కార్యక్రమాలు పనులు ప్రారంభించడానికి ప్రజా ప్రతినిధులు గాని మున్సిపల్ అధికారులు గాని మనుసు రావడం లేదు . ఇక న్యూ శాయంపేట ప్రధాన అంతర్గత రోడ్లన్నీ కేవలం 10 ఫీట్లకు మించి ఉండవు కేవలం ఒక కారు వెళ్లే దారి మాత్రమే ఉంటుంది. ఇప్పటికీ కూడా కొత్త భవనాలు కూడా రోడ్లను ఆక్రమించుకొని నిర్మించుకుంటున్నారు వీరికి మున్సిపల్ అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారో అర్థం కావట్లేదు. ఇక ఈ ప్రాంతంలో శథిలమై పోయిన అనేక ఇండ్లు, ప్రహరి గోడలు అనేకం ఉన్నాయి కానీ అధికారులు వాటి జోలికి పోవడం లేదు ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఆ భవనాలు కూలి ప్రాణ నష్టం జరిగే అవకాశం కూడ ఉంది.

అధ్వాన్నంగా పారిశుద్ధ్యం

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు చెబుతున్న ఈ ప్రాంతంలో పరిశుద్ధ లోపం స్పష్టంగా కనబడుతుంది మోరీలు ఎక్కడా శుభ్రంగా ఉండవు ఈ ప్రాంతంలో ఎక్కువగా పాల వ్యాపారంపై ఇక్కడి వాసులు ఆధారపడి ఉంటారు. ఎక్కువగా గేదెలు ఉండడంతో రోడ్లన్నీ పేడతో నిండి ఉంటాయి. జనావాసాల మధ్యనే పెంటలు ఎక్కువగా ఉంటాయి. ఇక దళిత వాడల పరిస్థితి ఎంత చెప్పినా తక్కువే ఇక్కడ గ్రేటర్ మున్సిపల్ అధికారుల జాడ కనబడదు కేవలం మార్చ్ నెలలో ఇంటి పన్నుల వసూళ్లకు మాత్రం వచ్చిపోతూ ఉంటారు.

శంకుస్థాపన చేశారు... రోడ్డు పనులు మరిచారు...

ఇక ఈ ప్రాంతంలో న్యూ శాయంపేట జంక్షన్ నుండి రెవెన్యూ కాలనీ మీదుగా ఫారెస్ట్ ఆఫీస్ వరకు ఒకే ఒక్క ప్రధాన రోడ్డు ఉంది కానీ గత రెండు సంవత్సరాలుగా ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనదారులకు చుక్కలు కనిపిస్తాయి. ఇప్పటికి చాలామంది వాహనదారులు ప్రమాదవశాత్తుపడి గాయాల పాలయ్యారు. ఈ ప్రాంత వాసుల పోరాటాల ఫలితంగా న్యూ శాయంపేట జంక్షన్ నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు వెడల్పు చేసి బీటీ రోడ్డు వేయడానికి కోటి 50 లక్షలతో ప్రధాన రోడ్డు గత 7 జూలై 2022లో ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు హడావుడిగా ప్రధాన రోడ్డు ఇరువైపులా రోడ్డును తవ్వి కంకర వేశారు కానీ గత సంవత్సర కాలంగా ఆ కంకరతో వచ్చే దుమ్ము దూళితో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత నెలలో సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తో పాటు ఒకరోజు జంక్షన్లో ధర్నా కూడా నిర్వహించారు కానీ ఇంతవరకు రోడ్డు పనులు ప్రారంభించకపోవడంతో ఇక్కడి ప్రజలు ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.



అధికారులు సహకరించడం లేదు : మామిండ్ల రాజు కార్పొరేటర్



డివిజన్ అభివద్ధికి నిరంతరం శ్రమిస్తున్నాను. ఇండిపెండెంట్‌గా అంటే అధికారులు సహకరించడం లేదని అధికార పార్టీలో చేరాను. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం సహకారంతో 31 వ డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నాను. న్యూ శాయంపేట నుండి రైల్వే గేట్ వరకు ప్రధాన రహదారి కోటి 50 లక్షలతో శంకుస్థాపన చేసి యాడాది కావస్తోంది నిజమే. ఈ రోడ్డు కాంట్రాక్టు తీసుకున్న వంశీకష్ణ నిర్లక్ష్యం వల్లే పనులు ప్రారంభించడం ఆలస్యం అవుతుంది. ప్రజావాణిలో అతన్ని బ్లాక్ లిస్టులో పెట్టమని కమిషనర్ కి వినతిపత్రం అందించాను. వర్షాలు పడుతుండడం వల్ల పనులు ఆగిపోయాయి వర్షాలు తగ్గగానే రోడ్డు పనులు పూర్తి చేపిస్తాను. డివిజన్లో పట్టణ ప్రగతి పనులు కూడా పెండింగ్లో ఉన్నాయి అవి కూడా త్వరలో పూర్తి చేస్తాను...

అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి : వేల్పుల సారంగ పాణి, సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో ఉన్న న్యూ శాయంపేట అభివద్ధి చెందకపోవడానికి కారణం ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులే ఈ ప్రాంతంలో ఉండడం మా దౌర్భాగ్యం డివిజన్లో పట్టణ ప్రగతి కార్యక్రమాలకు అధికారులు దూరంగా ఉంటున్నారు. ఈ ప్రాంతం సమీపంలోనే ఎంపీ, ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ లు ఉంటున్నారు. అయినా అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లు ఉంది మా పరిస్థితి ఇక ప్రధాన రోడ్డు గురించి ఎన్నోసార్లు ధర్నాలు చేశాం వారం క్రింద రౌండ్ టేబుల్ సమావేశం కూడా ఏర్పాటు చేశాం.. వర్షాలు తగ్గాక డివిజన్లోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతాం...

నాడు అకాల వర్షాలతో....నేడు కుంభవృష్టితో అన్నదాత ఆగమాగం

దెబ్బతిన్న పత్తి. మొక్కజొన్న పంటలు



నవతెలంగాణ-ఆత్మకూర్

నాడు అకాల వర్షాలతో చేతికి అంది వచ్చిన పంటలను కోల్పోయిన రైతాంగం.. నేడు ఎడతెరిపి లేకుండా కుంభవృష్టితో కురిసిన భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న దెబ్బతిని కుదేలవుతున్న రైతాంగం. వరదతాకిడిలో కొట్టుకపోయిన పంటలు.. పొంగి పొర్లుతున్నవాగులు. ఆత్మకూర్ గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మొలకెత్తిన పత్తి పంటలు వరదలో కొట్టుకపోయి మిగిలిన మొలకలు నీటిలో మునిగి మురిగిపోతున్నాయి.పంటలను చూసిన అన్నదాతలు తలలను పట్టుకుంటున్నారు. ఆత్మకూరు మండలంలో వందలాది ఎకరాల పత్తి,మొక్కజొన్న పంటలు ధ్వంసం అయ్యాయని అంటున్నారు. అకాల వర్షాలతో నాడు,కుంభవష్టితో నేడు పంటలు దెబ్బతిన్న రైతులను పట్టించుకున్న వారు ఎవరు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటి వరకు కటక్షపూర్ మత్తడి కొనసాగుతుంది.పోలీసులు లారీలు, బస్సులను తప్ప టూ విల్లర్, ఫోర్ వీలర్స్ వాహనాలను దారి మళ్లిస్తున్నారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా సీఐ రవి రాజు ఆధ్వర్యంలో పోలీసులు మత్తడికి ఇరువైపులా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

కామారం గ్రామానికి చెందిన మూల ప్రసాద్ అనే చేపల రైతు పంట పొలాలలో పెంచుతున్న చేపలు భారీ వరద రావడంతో 50 క్వింటాళ్ల చేపలు వరద పాలయాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరద బీభత్సానికి చెట్లు నేలకూలీ, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది.

మోరీలకు వెంటనే మరమత్తు చేయాలి : అఖిలపక్షం నాయకులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనంకొండ లో ముడు రోజులు నుండి భారీ వర్షాలకు హనుమకొండ చౌరస్తా నిత్యం జనసంద్రంతో కూడుకున్న ప్రాంతం జలమైపోయిందని బీ ఆర్ ఎస్ నాయకులకు కాంట్రాక్టులు, కమిషన్లకు తప్ప దేనికి పనిచేయరని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు, ఏడోవ డివిజన్ దళిత్ కాంగ్రెస్ అధ్యక్షులు జన్ను నరేందర్, లవన్‌కుమార్, శివకృష్ణ, సాయప్ప, సది, కమల్, సంజయ్, భానులు విమర్శించారు. శుక్రవారం వారు వరద ముంపు ప్రాంతాలను సందర్శించారు. ఏడవ డివిజన్ ఏషియన్ మాల్ ఎదురగా మరమ్మతుల కోసం మూడునెలల కింద మురికి కాలువను ధ్వంసం చేసిన మునిసిపల్ అధికారులు ఇప్పటివరకు మరమత్తులు పూర్తి చేయకపోవడం పై యూత్ కాంగ్రెస్, బిఎస్పి ఆధ్వర్యంలో వినూత్నంగా మురికి కాలువపై నగర మేయర్ గుండు సుధారాణి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ మాట్లాడుతూ నిర్లక్ష్యానికి కేర్ ఆఫ్ అడ్రస్ గా మారుతున్న గ్రేటర్ మునిసిపాలిటీని చూస్తే అసహ్యం వేస్తుంది అని మండిపడ్డారు.

మరమ్మత్తుల పేరుతో కనిపించిన ప్రతి కాలువను రోడ్డు ని కమిషన్ల కోసం శాస్త్రీయ ప్రక్రియ లేకుండా ఇష్టం వచ్చినట్టు తవ్వడం అలవాటైందన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దుర్వినియోగం చేయడంలో గ్రేటర్ మున్సిపల్ శాఖ మొదటి స్థానం లో ఉంటుంది అని ఎద్దేవచేశారు.

వరద బాధితులకు ఆహారం అందించిన నేతలు









నవతెలంగాణ-కాశిబుగ్గ

గత వారం రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా జలమయమైన వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ నగర్, బిఆర్ నగర్ తదితర ప్రాంతాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సందర్శించారు. ఈసందర్భంగా వరద బాధితులతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బాధితులకు భరోసా కల్పించారు. అనంతరం బాధితులకు ఆహార ప్యాకెట్లు, మంచినీరు అందించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఏంబడీ రవీందర్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్, నాయకులు కరేటే ప్రభాకర్, దాసి రాందేవ్, భౌరిశెట్టి శ్రీలత, బౌరిశెట్టి కళ్యాణి, కొత్త అనిత, మానస, అనిత, అనిల్, శ్రీనివాస్, వరుణ్, రవి, దినేష్ పాల్గొన్నారు.

పేదలకు చీఫ్‌విప్ అన్నదానం...

కాజీపేట : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాజీపేట వైయస్సార్ నగర్ గుడిసె వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య వచ్చిన తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యా దవ్, నాయకులు ఎండి.సోనీ, సర్వర్ , సుంచు కష్ణ, తేలు సారం గపాణి తదితరులు పాల్గొన్నారు.

54వ డివిజన్‌లో నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో...

హన్మకొండ చౌరస్తా : 54 వ డివిజన్ పోచమ్మ కుంటలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జలమయమైన కాలనీలో పరిశీలించి ప్రజలకు భోజన ప్యాకెట్లు మరియు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని సగానికి పైగా కాలనీలల్లో ఇదే దుస్థితి.ప్రతి సంవత్సరం ఇదే తంతు.శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు లేవు. నగర అభివధి పై ఒక ప్రణాళిక లేని ప్రభుత్వం నాలాలపై అక్రమ కట్టడాలు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతోనే వర్షాకాలంలో కాలనీలు మునుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, గుంటి స్వప్న, కూర వెంకట్, సీనియర్ నాయకుడు నల్లా సత్యనారాయణ, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, పల్ల కొండ సతీష్, సుమన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

11,49వ డివిజన్‌లలో జంగా ఆధ్వర్యంలో...

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 11, 49 డివిజన్లలో వరదముంపు ప్రజలకు డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ చేశారు. కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరంగల్ మహానగరం జలమయమైంది.వందలాది కాలనీలు నీటిలో మునిగిపోయాయి.వరదలో చిక్కుకున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు వరంగల్‌పశ్చిమ నియోజకవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి నిరంతరం పర్యటిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, టిపిసిసి మైనార్టీ జనరల్ సెక్రెటరీ రహత్‌పర్వీనా, బోయిని కుమార్ యాదవ్, కట్ల రఘుపాల్ రెడ్డి, ఎర్రి రవీందర్ రెడ్డి, వల్లపు యాదగిరి, క్లబ్ రెడ్డి, డిసిసి మైనార్టీ వైస్ చైర్మన్ జమీరుద్దీన్, సందేల విజయ్, వై.భాస్కర్,అస్గర్ అలీ, పుల్ల వీరమనేని, రతన్ బ్రహ్మం, కదారి అశోక్, కుసుమాంజలి, కాసర్ల నాగే ష్, సత్యవరం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

55 డివిజన్‌లో కార్పొరేటర్ జక్కుల రజిత ఆధ్వర్యంలో....

అకాల వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహాయక చర్యలు చేపట్టడంలో సహకరించండని, విపత్కర పరిస్థితుల్లో 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు వరద బాధితులకు ఆహార పదార్థాలు, నీరు అందజేశారు. రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్న చోట వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.తమ పరిధిలో పలుచోట్ల వాస కేంద్రాలను ఏర్పాటుచేసి ముంపు బాధితులను అక్కడికి తరలించామని వివరించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ముంపు బాధితులకు ఆహారం, నీరు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వివరించారు. ముంపు బారిన పడకుండా మరిన్ని చర్యలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ భీమారం గ్రామ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రాయికంటి సురేష్, సీనియర్ నాయకులు రాయికంటి సుధాకర్, గాజుల గోవర్ధన్, ముచ్చ వెంకటస్వామి, బూర కిట్టు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాతి సమ్మయ్య, చింతల రవి, ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కరెంట్ సిబ్బంది పనితీరు పట్ల ప్రజల హర్షం

జోరు వానలోను విద్యుత్ సిబ్బంది పని... ... ఊహించని రీతిలో అనతికాలంలో విద్యుత్ సరఫరా







నవతెలంగాణ-రాయపర్తి

ఒకప్పుడు గాలి దుమారం రేగినా, చినుకుపడినా కరెంట్ పోయి.. ఊరంతా అంధకారమయ్యేది. ఓల్టేజీతో టీవీలు, ఫ్యాన్లు కాలిపోయేవి.. కర్మ చాలక ట్రాన్స్ ఫార్మర్ రిపేరుకు వచ్చిన ఇంట్లో లైటు బుగ్గ వెలిగేందుకు తక్కువలో తక్కువ వారం రోజులు పట్టేది. కూలిన స్తంభాలు, తెగిన తీగలు రోజుల తరబడి భయపెట్టేవి. ఆ చీకటి రోజులను చీల్చుకుంటూ విద్యుత్ శాఖ సిబ్బంది పగలూరాత్రి, ఎండావాన తేడా లేకుండా సేవలు అందించడంతో ప్రజలు వారి పనీతీరుపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలకేంద్రంలో, వివిధ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, డిటీఆర్‌లు విరిగికింద పడగ కొన్ని ప్రాంతాల్లో జెంపర్లు తెగిపోయాయి దాంతో గత బుధవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వర్ధన్నపేట ఏడిఏ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున ఎడతెరిపిలేని వర్షంలో ప్రజానీకానికి కరెంట్ అందించాలనే సంకల్పంతో ఏఈ విజయ్‌కుమార్, లైన్‌మెన్ బడితపురం వెంకన్న, హెల్పర్లు ఎనగందుల ప్రవీణ్, జంపాల మహేష్, ఆకారపు శేఖర్ ముమ్మరంగా పనిచేసి సాయంత్రం సమయంలోగా కరెంట్ సరఫరాను అందించారు. కొన్ని కాలనిలకు కరెంట్ సరఫరా ఐయ్యేఅవకాశం లేకున్నపటికి కరెంట్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఎవరికి ఇబ్బంది కాకుండా అందరికి కరెంట్ సరఫరా అందించారు. ప్రజలు చీకటిలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తాము శాయశక్తులా కషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు కరెంట్ అందించాలని బాధ్యత యుతంగా విధులు నిర్వహిస్తున్నాము అని చెప్పారు. కరెంట్ వినియోగదారులు కూడా తమ కష్టాని గుర్తించి తమకు సహకారాన్ని అందిలని విన్నవించారు. ఏ దో వై నా ప్రాణాంతకమైన పని చేస్తూ గ్రా వా ల లో వెలుగులు విరజిల్లేటట్లు పని చేస్తున్న కరెంట్ సిబ్బందికి సలాం అని ప్రజలు అంటున్నారు.

పర్వతగిరి : గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తీవ్ర వరదలకు మండలం లోని ఆయా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్ లు కొట్టుకుపోయాయి.దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,వ్యవసాయ మార్కెట్ యార్డులో అలాగే మండలం లోని రోల్లకల్, ఏబితండా గ్రామ పరిధిలో భారీ వర్షాల కారణంగా పూర్తి స్థాయిలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

అలాగే మండలంలోని కొన్ని గ్రామాల్లో గాలి, వాన బీభత్సానికి చెట్లు ఎక్కువగా విరిగి విద్యుత్ స్తంభాలపై పడటం వల్ల పూర్తిగా విరిగిపోయి తీవ్ర నష్టం జరిగిందని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.విద్యుత్ సరఫరా కోసం పునరుద్ధరణ పనుల నిర్వహణ చేపట్టినట్లు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండా మరమ్మతులు, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మానవత్వం చాటుకున్న భూపాలపల్లి తహసీల్దార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఉడిపి హెూటల్ వద్ద శుక్రవారం ఉదయం ఇద్దరు చిన్నారులతో తల్లి కూర్చొని ఉంది. అటుగా వెళ్తా వారిని గమనించిన స్థానిక తహసీల్దార్ ఎండి ఇక్బాల్ వారికి హెూటల్ లో టిఫిన్ పెట్టించి అనంతరం కొంత ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆకలి విలువ తెలిసిన అధికారి, గత రెండు రోజుల నుండి విధినిర్వహణలో భాగంగా భూపాలపల్లి లోనే ఉంటూ మొరంచపల్లె వాసుల కష్టంలో తోడుంటూ టిఫిన్ చేయడానికి వస్తున్న క్రమంలో ఆకలితో అలమటిస్తున్న చిన్నపిల్లలను చూసి చలించిపోయి వారికి టిఫిన్ తో పాటు ఆర్థిక సహాయం చేసిన తహసిల్దార్ ఇక్బాల్ను పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి ధన్యవాదాల తెలిపారు.

బాధిత రైతును ఆదుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం రాత్రి మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన నిరుపేద రైతు జీడి మహేందర్ కు చెందిన 4 ఆవులు, 1 గేదె, 50 నాటుకోళ్ల వరద ఉధృక్తికి కొట్టుకుపోయి చనిపోవడం జరిగింది. సుమారుగా 6 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు సంగి రవి ప్రభుత్వాన్ని కోరారు .



వర్షంతో రాకపోకలు బంద్

స్పందించని ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే అధికారులు

శవంతో అంబులెన్స్ పోవడానికి పడ్డ ఇబ్బందులు వర్ణాతీతం

నవతెలంగాణ- తాడ్వాయి

గత రెండు మూడు రోజులు విస్తారంగా కురిసిన వర్షాలకు జనజీవనం స్తంభించింది. రోడ్లు మొత్తం బీభత్సంగా మారాయి. తాడ్వాయి టూ పస్రా 163 వ జాతీయ రహదారి గుండ్ల వాగు తెగిపోయి, జలగలంచ చంద్రమంద్రంగా మారి రహదారి కరాబై రాకపోకలు బంద్ అయ్యాయి. గురువారం రాత్రి మూడు గంటలకు తెగిపోయిన వాగులు, ఒర్రెలు రాకపోకలు ఇబ్బందిగా మారాయి. పస్రా నుండి మేడారం వైపు నార్లాపూర్ వద్ద తెగి తెగి రోడ్డు కూడా రహదారి బంద్ అయింది. ఈరోజు వరకు రోజున్నర 38 గంటలు రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఆర్ అండ్ బి అధికారులు, నేషనల్ హైవే అధికారులు చాలా లేట్ గా స్పందించారు. మూడు రోజుల నుండి వరుసగా కురిసిన వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య సిబ్బంది తాడ్వాయి వెళ్లడానికి నాన్న ఇబ్బందులు పడ్డారు. మంగపేట మండలం నరసింహ సాగర్ కు చెందిన ఒక వ్యక్తి మతదేహం గల అంబులెన్స్ పోవడానికి నాన్న ఇబ్బందులు పడ్డారు. అంబులెన్స్ లో శివాని తీసుకుపోవడానికి వారు పడ్డ ఇబ్బందులు వర్ణాతీతం. మేడారం, ఊరటం, కాల్వపల్లి, ప్రాజెక్టు నగర్ గ్రామాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఏం ప్రమాదం జరుగుతుందో అని ఆందోళనకు గురవుతున్నారు. కూలీతో జీవనం గడిపే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మేడారంలో చిరు వ్యాపారులు పూర్తిగా వారి సామానులు కొట్టుకొని పోయి ఇండ్లు కొట్టుకొని నిలువ నీడ లేక వరదలకు కోళ్లు చనిపోయి కుక్కలు చనిపోయి దుర్వాసనతో నానా ఇబ్బందులు పడుతున్నారు. మేడారం పరిసర వాసులకు కనీసం తినడానికి తిండి కూడా ఇబ్బందిగా మారింది. మేడారం ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతుంది. కలెక్టర్ స్పందించి వరద ప్రభావానికి కొట్టుకొనిపోయిన దుక్కిటెద్దుల కుటుంబాలకు, పొలాలు నష్టపోయిన వారికి, వ్యాపారులకు తగు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.



వరద బాధితులను ఆదుకోవాలి

బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల వల్ల నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు ప్రాంతాలలో వర్షాల వల్ల దెబ్బతిన్న ఇండ్లను పట్టపొలాలను ఇసుకమేటలను పరిశీలించి రైతులను పరామర్శించి ఓదార్చారు. వర్షంలో కూలిన ఇండ్లు, వ్యవసాయ రైతులకు పంట నష్టం ,ఒక్కొక్క రైతు చేనులో ఇసుకమేటలను పెట్టి నందున ,ప్రభుత్వం సహాయంగా పొలాలను చదును చేయుటకు అవసరమయ్యే ఖర్చు మొత్తం భరించాలని, ఇల్లు కొట్టుకపోయి నిరాశ్రయులైన వారికి డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని అన్నారు. నష్టపోయిన కుటుంబాలందరికీ, తగిన సహాయం చేయాలని అన్నారు. మద్దినేని తేజ రాజు వాళ్ళ తమ్ముని గొర్రెలు మొత్తం కలిపి సుమారు 150 గొర్రెలు అకాల వర్షంతో కొట్టుకపోవడం జరిగింది అని, వారి కుటుంబానికి ప్రభుత్వం, సహాయ అందించాలని భిక్యా కుటుంబం వర్షంలో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో ఉన్నారని, వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. జాతీయ రహదారి నం 163 లొ పల్లలు ఉండే దగ్గర మోరీలకు బదులుగా బ్రిడ్జిలు వేసి నీళ్లు సులభ తరంగా పోయే విధంగా చర్య తీసుకోవాలని కోరారు. పసర పోలీస్ స్టేషన్ వెంబటి నీరు పోయే ద్వారం ఒక్కటి ఉండడంవల్ల నీరు సరిగా పొక ఇళ్లల్లోకి నీరు రావడం జరిగిందని ఇంకో ద్వారాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా ఎన్‌హెచ్ 163 అధికారులు ఆలోచించి రెండో ద్వారాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. దెబ్బతిన్న 163వ జాతీయ రహదారిని తక్షణం మరమ్మతులను చేయాలన్నారు . పస్రా చుట్టుపక్కల ఊర్లకు విద్యుత్ సౌకర్యాన్ని తక్షణ పునరుద్ధరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సూరపనేని వెంకట సురేష్ ఏనుగు రవీందర్ రెడ్డి, నగరపు రమేష్ కర్ర సాంబశివారెడ్డి ,బీజేవైఎం అధ్యక్షులు కొత్త సురేందర్, ఇమ్మడి రాకేష్ యాదవ్, రుద్రారపు సురేష్ ,ఎద్దునూరి రమేష్ ,మెరుగు సత్యానారాయణ, కొత్త సుధాకర్ రెడ్డి, బైరు మహిపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా యాదగిరిగౌడ్

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం బిజెపి నూతన అధ్యక్షుడుగా కారుపోతుల యాదగిరి ని బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి శుక్రవారం నియమి ంచారు.అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో నియకమ ఉత్తర్వులను అందించారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి మాట్లాడుతూ నన్ను నమ్మి వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీకి ఎల్లవేళలా పనిచేస్తూ వెంకటాపూర్ మండలాన్ని జిల్లాలో మొదటి స్థానాన్ని ఉంచుతానని అన్నారు.రాబోయే ఎలక్షన్లో వెంకటాపూర్ మండలం నుండి అత్యధిక ఓట్లు బిజెపికి పడేవిధంగా కషి చేస్తానని అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త కు అండగా నిలుస్తూ ఎల్లవేళలో సమయాన్ని కేటాయిస్తానని అన్నారు. ఈ మండల అధ్యక్షునికి ప్రత్యక్షంగా పరీక్షంగా ఎన్నికలకు కారణమైన ప్రతి ఒక్కరికి హదయపూర్వక కతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు శిలమంతుల రవీంద్ర చారి, జిల్లా నాయకులు భూక్య జవహర్లాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జిలకల కష్ణరావు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, పైడాకుల మల్లేష్, పచ్చిమట్ల తిరుపతి, రెడ్డి రంజిత్,కసర్ల సురేష్, ప్రేమ్ సింగ్,తంగాళ్లపెల్లి శ్రీధర్, జటోత్ ధరమ్ సింగ్,సొన సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి యస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో వచ్చే వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఇంఛార్జి ప్రత్యేక అధికారి యస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి గిరిజన, స్త్రీ, సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత సమక్షంలో, జిల్లా ఇంచార్జి ప్రత్యేక అధికారి యస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి కలెక్టర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక అధికారికి వివరించారు. టు చేసి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఇంఛార్జి ప్రత్యేక అధికా రి యస్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి భారీగా వరద వస్తుందని, గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆకస్మికంగా వరద పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను సన్నద్ధం చేసుకోవాలని, వరద ప్రవాహం మేరకు అవసరమైన వెంటనే ప్రజలను తరలించాలని, నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వరద ప్రవాహాలను గమనించాలని ఇన్చార్జి ప్రత్యేక అధికారి ఆదేశించారు. గోదావరి బ్యాక్ వాటర్ ముంపుకు గురి కాకుండా లోతట్టు ప్రాంత ప్రజలను కేంద్రాలకు అవసరమైతే వెంటనే తరలించాలని అన్నారు. గతఅనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏటూరు నాగారం, మంగపేట, వాజేడు, కన్నాయిగుడెం, వెంకటాపురం లోతట్టు ప్రాంతాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి సూచించారు.జిల్లాలోని అధికారులు, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో పర్యటించాలని ప్రజల మధ్య ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెవిన్యూ, పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. 27 న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను పరమత్తులు చేయాలని పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి ప్రవాహం అధికమైనట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైతే విద్యుత్ సరఫరా అంతరాయం సమస్యలు వచ్చయో వెంటనే పునరుద్ధరణ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. వరదల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పునరావాస కేంద్రాల వద్ద అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వరదలు తగ్గిన తర్వాత ఫీవర్ సర్వే నిర్వహించాలని ప్రత్యేక అధికారి జిల్లా వైద్యశాఖ అధికారికి సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ సి ఈ విజయ భాస్కరరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు,తహాసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం అందించాలి

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు



నీటమునిగిన వరి, మిర్చి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలనీ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ములుగు జిల్లాలోని ములుగు మండల సర్వాపురం, అంకన్న గూడెం, పెగడపల్లి, లాలయ్యగూడెం, జగ్గన్నగూడెం గ్రామాల్లో ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం వరదల వల్ల నీట మునిగిన పంటపొలాలను కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ సందర్శించారు. ఇటీవల విస్తారంగా కురిసిన భారీ వర్షాలకు వరదల్లో సుమారు 400 ఎకరాల పంట మునిగి కొట్టుకుపోయాయని, ముఖ్యంగా వరి, మిర్చి పంటల రైతులు విపరీతంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి కురిసిన భారీ వర్షాల వల్ల సర్వాపురం, అంకన్న గూడెం, పెగడపల్లి, లాలయ్యగూడెం, జగ్గన్నగూడెం గ్రామాల ప్రజల పంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయి అని అన్నారు. అదే విధంగా గత కొద్దిరోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు జిల్లాలోని చాలా గ్రామాలలోని పంట పొలాలు నీట మునిగి పోయాయి అని దాని వల్ల రైతాంగం చాలా నష్టపోయింది అని వెంటనే ములుగు జిల్లాలో అన్ని గ్రామాల్లో జిల్లా అధికారులు, మండల అధికారులతో సర్వే చేసి పూర్తి నివేదిక ప్రభుత్వానికి పంపి నీట మునిగిన పంట పొలాల రైతులకు తగు నష్ట పరిహారం ఇప్పించాలి అని కోరారు. ఇప్పటికె తెరాస ప్రభుత్వంపై గత ఏడూ సంవత్సరాల నుండి అతివష్టికి, అనావష్టికి కానీ ఎటువంటి నష్ట పరిహారం రైతులకు చెల్లించలేదని హైకోర్టు మొట్టికాయలు వేసిందని అన్నారు. అయిన కేసీఆర్ రైతే దేశానికి వెన్నెముక అని అంటారు కానీ అదే రైతు కష్టంలో ఉన్నప్పుడు మాత్రం ఆదుకోవడానికి కూడా ప్రయత్నించట్లేదని వాపోయారు. ఇప్పటికైనా కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలు చేయకుండా వరదల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అని అన్నారు. అలాగే గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించేదాక మా పోరాటాలు ఆగవు అని, రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకష్ణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి దేవేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన మహేందర్, రాయినిగూడెం చీడబోయిన స్వామి, మండల కార్యదర్శి రవీందర్ రావు, తిరుపతి, కిసాన్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జాజా బాబు రావు, గైకాడ అశోక్, జాజ రాజు, పంజల తిరుపతయ్య, విజయ్, నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్

నవతెలంగాణ- తాడ్వాయి



మండలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు వరదసాహిక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫ్లమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ విమర్శించారు. శుక్రవారం మండలంలోని ముంపు ప్రాంతాల వరద కోతకు గురై నా మేడారం పరిసర ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ విపరీతంగా కురిసిన భారీ వర్షాలకు జంపన్న వాగు పొంగిపొర్లి మేడారం, ఉరటం, కాలపల్లి, కన్నెపల్లి, నార్లాపూర్, ఎల్బాక, పడిగాపూర్, కొత్తూరు, రెడ్డిగూడెం పలు గ్రామాలు బీభత్సం గా మారాయి అని అన్నారు. మేడారం దాని పరిసర గ్రామాలలో కోళ్లు కుక్కలు పాములు పశువులు మతి చెంది తీవ్ర పారిశుధ్య లోపంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, మేడారంలో దుర్వాసన వెదజల్లుతుందని ఆయన ధ్వజమెత్తారు. గ్యాస్ కొట్టుకొని పోయి, కరెంటు లేక, త్రాగడానికి మంచినీరు లేక కనీసం చేతులు కడుక్కోడానికి కూడా నీరు లేదని వారు తిండి లేక ఆకలి కేకలతో దుర్భర జీవితం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నదని ప్రజలు ఎంత ఇబ్బందుల్లో ఉన్న మంత్రులు అధికార ఘనం ఇటు మేడారానికి వచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. జాతరప్పుడే అధికారులు ఉంటారని, ఇలాంటి ప్రకతి వైపరీత్యాలకు ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వం ఆదుకోదా అని మండిపడ్డారు. రాజకీయం చేయాలంటే ఎన్నికల అప్పుడు చేయాలని ? పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు రాజకీయం చేసుడు ఏందని అన్నారు. రేపటి పది గంటల వరకు మేడారంలో వివిధ శాఖల అధికారులతో పారిశుద్యం విద్యుత్ నీటిపారుదల పంచాయతీరాజ్ వైద్య మరియు వివిధ శాఖల అధికా రులతో కనీస సౌక ర్యాలు మేడారం పరిసర ప్రాంతాల ప్రజలకు అందించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టెంట్ వేసుకొని నిరాహారదీక్షకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మేడారం ప్రజలు ధన, ప్రాణ నష్టాలకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. మంచినీరు లేక కూడా నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. రేపటికల్లా ప్రాథమిక సౌకర్యాలు మేడారం దాని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తామని ఉద్యమాన్ని ఉధతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా నాయకుడు అర్రెం లచ్చు పటేల్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, డైరెక్టర్ రంగరబోయిన జగన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏజన్సీలో అప్రమత్తం

నాలుగు పునారావస కేంద్రాలు ఏర్పాటు
వరద బాధిత ప్రాంతాల్లో బారీకేడ్స్ ఏర్పాట్లు
అత్యవసరమైతే నాటుపడవలు సిద్ధం
గోదావరి ముంపు ప్రాంతాల్లో
అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ అంటి నాగరాజు



నవతెలంగాణ-వెంకటాపురం

ఎడతెరిపిలేని వర్షాల కారణంగా గోదావరి నది ఉదతంగా ప్రవహిస్తుంది.గోదావరి నది వరదనీరు వీరభద్రవరం సుమీపంలో కుక్కతోర్రె వాగు, బొదాపురం వద్ద జిన్నెల వాగు, పాత్రపురం వద్ద బల్లకట్టు వాగు ప్రధాన రహదారిపై వచ్చి చేరింది.దాంతో భద్రాచలం-వెంకటాపురం రవాణా వ్యవస్థ స్తంభించింది. వరదల తో ఏజన్సీ అస్తవ్యస్తం గా మారింది.మండల ప్రత్యేక అధికారి తో కలిసి తహసీల్దార్ అంటి నాగరాజు గోదావరి ముంపుప్రాంతాల్లో ప్రజలను అనునిత్యం అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి వరదనీరు చేరిన కుక్కతోర్రె, జిన్నేలవాగు,బల్లకట్టు వాగు సమీపాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బారికెట్లు ఏర్పాటు చేశారు. రెవెన్యూశాఖ సిబ్బంది ని కాపలాగా పెట్టరు.జిన్నెలవాగు ఉదతం గా ప్రవహిస్తుంది. ఆవల ఉన్న గిరిజన గ్రామాలైన సీతారాంపురం, ముత్తారాం,కొత్తగుంపు,కలిపాక గ్రామ గిరిజనుల కు అవగాహన కల్పించారు.జిన్నెలవాగు సుమీపంలో సిబ్బందీని ఏర్పాటు చేశారు. వరదముంపు ప్రాంతాల్లో ఏదైనా అత్యవసరం అయితే ఇబ్బంది చోటుచేసుకో కుండా వాగులు దాటించేందుకు.ప్రధాన రహదారిపై కి వరదనీరు చేరిన కొండాపురం,ఆలుబాక,పాత్రపురం ప్రాంతాల్లో పడవలను ఏర్పాటు చేసి అత్యవసర రవాణా సేవలను అధికారులు అందజేస్తున్నారు. గోదావరి పెరుగుతున్న దశ్య ముందస్తూ చర్యల్లో భాగంగా వెంకటాపురం, అలుబాక, సూరవీడు, ఎదిర పంచాయిల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు.వెంకటాపురం చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో చర్చిపేట,ఉప్పెడు వీరాపురం, గొల్లగూడెం, వీరాపురం, తురుసువాని గుడెం,వెంకటాపురం, టేకులబోరు, ముంపుప్రాంతాల ప్రజలు, అలుబాక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బొదాపురం, పరిసర ప్రాంతాల ముంపు బాధితులకు, సూరవీడు పాఠశాలలో విజయపురి కాలనీ, సూరవీడు కాలనీ,ఎదిరా పాఠశాల్లో యకన్నగూడెం, ఎదిరా కాలనీ ముంపు బాధితుల ను తరలించేందుకు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.గోదావరి వరదల వల్ల ఏజన్సీ ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చెడుకోకుండా ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి అరవింద రెడ్డి, తహసిల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ బాబు, జెడ్పీటీసీ పాయం రమణ, సీఐ బండారి కుమార్, ఎస్ఐ కొప్పుల తిరుపతి అనునిత్యం మండలంలోని సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

భారీగా పెరుగుతున్నా గోదావరి

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలానికి మేడి గడ్డ బ్యారేజి గేట్ల ఎత్తివేతతో పాటు మానేరు డ్యామ్ నుండి అన్నారం తదితర చెరువులు తెగిపోయాయి. ప్రాణ హిత నది నుండి భారీగా వరద పెరుగుతుండడంతో కాళేశ్వరంలో భారీగా నీరి చేరింది. మేడిగడ్డ బ్యారేజి గేట్లు వదలడంతో కింది ప్రాంతాలు, పంకెన, పలిమెల, సర్వాయి పేట నీలంపల్లి దమ్మూర్ ముఖునూర్ మోదేడు గ్రామాలకు వరద చేరింది. దీంతో పత్తి మిరప నారు నీటిలో మునిగిపోయాయి. దీంతో రైతులు ఆవేదనా వ్యక్తం చేశారు.

నష్టపోయిన ప్రజలకు ఆర్థిక సాయం అందించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి ఆడప సంతోష్ పటేల్

నవతెలంగాణ-మహాదేవపూర్

గత కొద్దీ రోజులుగా కూరుస్తున్న అధిక వర్షాలకు పంట నష్టం అనేది పెద్ద మొత్తమ్ లో జరిగిందని సీఐటీయూ మహాదేపూర్ మండల కార్యదర్శి ఆడప సంతోష్ పటేల్ అన్నారు. శుక్రవారం అయన మీడియా తో మాట్లాడుతూ మహాదేపూర్ మండలంలో గల అనేక గ్రామాలలో 100 ల ఎకరలో పత్తి పంట, వరి పంట నష్టం జరిగిందని వారికీ తగిన నష్ట పరి హారం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేసారు. గతం లో ఇలాంటి పరిస్థితి నెలకొన్న కూడా ప్రభుత్వం ఇలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదని గుర్తు చేసారు. అలాగే కాళేశ్వరం గ్రామం లో పుసకుపల్లి వార్డులో గతం లో లాగానే ఈసారి కూడా ఊరిలోకి గోదావరి నీరు వచ్చింది. ముద్దస్తూ చర్యలుగా ప్రజలని సురక్షిత ప్రతానికి తీసుక వచ్చారు బాగానే ఉంది కానీ, ప్రభుత్వం వారికీ శాశ్వత పరిష్కారాన్ని చూపించాలి. ఎత్తయినా ప్రాంతం లో వారికీ ఉండటానికి ఇంటి స్థలాలు ఇప్పించాలని, దీని పైన ప్రభుత్వం స్పందించాలని అన్నారు.



జెడ్పీటీసీ రూ.5వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మోట్లగూడెం పంచాయతీ ప్రాజెక్టు నగర్ గ్రామానికి చెందిన ఎస్ కే రహమాన్ దెయ్యాలవాగు వరదల్లో భార్య పిల్లల్ని కోల్పోవడంతో శుక్రవారం జెడ్పిటిసి తుమ్మల హరిబాబు ఫోన్లో మాట్లాడి తన అనుచరులతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. రెహమాన్ కుటుంబం నిద్రలో ఉండగానే వరదలు రావడంతో భార్య హౌసియ 30 సం" పెద్ద కుమారుడు తన్వీర్ 3 సంటీ చిన్న కుమారుడు సద్దాం హుస్సేన్ 1 సం, ప్రవాహంలో కొట్టుకొని పోయారు. కుటుంబ పెద్ద రహమాన్ తప్ప మిగతా కుటుంబ సభ్యులు వరదల్లో గల్లంతయ్యారు. గురువారం సాయంత్రానికి పెద్ద కుమారుడు తన్వీర్ మతదేహం లభ్యం కాగా భార్య హౌసియా చిన్న కుమారుడు సద్దాంల ఆచూకీ ఇంకా దొరకలేదు. ఈ విషయం తెలుసుకున్న %జూజ% తుమ్మల హరిబాబు ఆయన అందుబాటులో లేకపోవడంతో బాధితులను కలిసి ఆర్థిక సహాయం అందించవలసింది పార్టీ శ్రేణులను ఆదేశించగా ఆయన పంపినటువంటి 5000రూపాయలను రెహమాన్ కి అందించడం జరిగింది. రెహమాన్ ని ఫోన్ ద్వారా పరామర్శించిన ఆయన మిగతా ఇద్దరి కోసం అధికారులు గలిచడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, కొఆప్షన్ సభ్యులు బాబర్, పార్టీ సీనియర్ నాయకులు తలసిల ప్రసాదరావు, బొల్లం శివ, తుమ్మల శివ, కీర్తి రవి,మునిగల వెంకన్న, భద్రయ్య, జన్ను కరుణాకర్, ఐలయ్య, ఇంద్రారెడ్డి, భాను, సంపత్ రావు పాల్గొన్నారు.

సొంత గూటికి సీనియర్ నాయకుడు

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండలానికి చెందిన సీనియర్ నాయకుడు తాటి లచ్చయ్య బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లొ చేరారు.శుక్రవారం జడ్పీటీసీ లింగామల్ల శారద -దుర్గయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, ఎంపిటిసి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తాటి లచ్చయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి మంథిని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లుగౌడ్,మహా ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, సీనియర్ నాయకులు ఏనుగు రాజేందం పాల్గొన్నారు.



ప్రజల పట్ల మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి దురుసు ప్రవర్తన

గ్రామ పంచాయతీ చాంబర్‌లో చెత్తపోసి నిరసన

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని మల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ పనుల విషయంలో నిర్లక్ష్యంగా ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యపు సమాధానంతో విసిగిన గ్రామ పౌరులు వినూత్నంగా నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే మల్లంపల్లి గ్రామానికి చెందిన వనపాకాల దిలీప్ తన ఇంటి ముందరి చెత్తను ఎప్పుడూ సరిగా శుభ్రం చేయటం లేదని,ఇట్టి విషయాన్ని గ్రామ పంచాయితీకి పలుమార్లు తెలియజేయటం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని శుక్రవారం తన కాలని కి వచ్చిన పంచాయితీ కార్యదర్శి కి విన్నవిస్తే తను నిర్లక్ష్యంగా అయితే నేనేం చేయాలని బాధ్యతా రాహిత్యంతో దురుసుగా ప్రవర్తించారన్నారు. జీపీ లో చెత్త వేస్తె తెలుసుస్తుందని దిలీప్ అనడంతో బాధ్యత యుతంగా సమాధానం చెప్పాల్సిన కార్యదర్శి గ్రామపంచాయతీ లో పోసుకొమ్మనడంతో మనస్థాపం చెందిన యువకుడు గ్రామపంచాయతీ ఛాంబర్లో చెత్తను పోసి తన నిరసన ను తెలిపారు. తదనంతరం కార్యదర్శిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీవోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలి : ఎంసీపీఐయూ

మల్లంపల్లి గ్రామ కార్యదర్శిని వెంటనే బదిలీ చేయాలని ఎంసిపిఐయు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి జి చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపాకల దిలీప్ చెత్త సమస్యను మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి దష్టికి తీసుకుపోయినప్పుడు బాధ్యత రాజ్యాంగ సమాధానమిస్తూ ఏం చేసుకుంటావో అని బెదిరించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆమె ప్రజలకు అందుబాటులో ఉండకపోగా ప్రజలకు జవాబిదారి గా పనిచేయడం లేదని ఆమె ఆఫీసుకు వచ్చిన ప్రజలకు అనేక సమస్యలతో వచ్చిన వారికి సరియైన జవాబు చెబుతూ సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నదని అన్నారు. చాలామంది ప్రజలు మా దష్టికి తీసుకు వచ్చినారని డిపిఓ వెంటనే ఆమెపై చర్యలు తీసుకొని ఇక్కడి నుండి ఆమెను ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశారు.

గురుకుల పాఠశాలలో కంటి పరీక్షల శిబిరం



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మహాత్మా జ్యోతిరావుపూలే తెలంగాణ వెనుక బడిన సంక్షేమ గురుకుల పాఠశాల నాంచారిమడూర్‌లో శుక్రవారం కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగిందని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్‌రెడ్డి తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నూతి కీష్ణ, పారా మెడికల్ ఆప్తాలిమిక్ ఆఫీసర్ స్కూల్ పిల్లలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అందులో 51 మంది పిల్లకు కళ్ల కలకలు ఉన్నట్లు గుర్తించి వారికి యాంటీబయోటిక్ (కంటి చుక్కల మందులు)పిల్లలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమేష్, హెల్త్ సూపర్ వైజర్ తేజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ముస్లింలందరికీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం పం డుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. ఈ మేరకు పీరీల ఊరేగింపు జరిగింది. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బోనగిరి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే నాలక్ష్యం



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి అని నిరుపేదల అభివృద్ధే నా లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ మురళినాయక్ అన్నారు. మండలంలోని ఆలేరు గ్రామంలో నిరుపేదలైన ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు కూలీల బాధిత కుటుంబాలను, విద్యుత్ షాక్ తో బర్రెలు మతి చెందిన కుటుంబాన్ని సందర్శించి పరామర్శించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అభివృద్ధికి పాటు పడిందన్నారు. పేదలు ఈరోజు ఉండటానికి ఇల్లు లేకుండా ఉన్నారని కనీసం వారు ఇప్పుడు జీవించడమే కష్టంగా ఉందని వెంటనే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వసతి కల్పించి వారికి జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ ఉప్ప లయ్య, వేణు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



నవతెలంగాణ-గార్ల

విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కస్తూరిబా వసతి గృహం, పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని కెజిబివి వసతి గృహం, పాఠశాలలను మండల ఎఇవో బి.ఫూల్ చంద్‌తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా విద్యశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి తరగతి గదులను, పరిసరాలను పరిశీలించి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉషకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంట ఎసిజిఈ శ్రీరాములు, విత్తనాల సుధాకర్ తదితరులు ఉన్నారు.

బాపురావు పార్లమెంట్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-గార్ల

తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని, మణిపూర్ మారణహోమం లాగానే ఆందోళన చేస్తామని బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు ప్రకటించిన బాపురావు సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు శాంతికుమార్‌నాయక్, భూక్య హరినాయక్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందేందుకే ఇటు వంటి వ్యాఖ్యలు చేశారని, బీజేపి పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన సోయం బాపురావుపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి బాపురావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల

గత వారం రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ అశోక్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ కన్నాయిగూడెం రెవెన్యూ పరిసర ప్రాంతాలలో ఆలుగేరు, పాల వాగుల వరదనీటి ఉధృతికి దెబ్బతిన్న వరి పంటలను బాధిత రైతులు పరిశీలించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఈ వాగుల వరద నీటికి సుమారుగా యాభై ఎకరాల పంటలు నష్టపోవడం జరిగిందని ఆవేదన వెలిబుచ్చారు. పంటలు దెబ్బతిన్న రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి పంటలు వేసిన సన్నకారు, చిన్న కారు రైతులకు భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయి అధిక నష్టం వాటిల్లిందని, తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని కోరారు. దెబ్బతిన్న తిన్న పంటలను పరిశీలించిన వారిలో బాధిత రైతులు గంగావత్ మేజ్య రాంచంద్, మంగిలాల్, చిన్న తదితరులు ఉన్నారు.ఫొటోఉంది.

ప్రమాద స్థాయికి చేరుకున్న ఆకేరువాగు

భయాందోళనలో గ్రామ ప్రజలు



నవతెలంగాణ-నర్సింహులపేట

మండలం లోని కొమ్ములవంచ గ్రామ పరిధిలోని ఆకేరువాగు ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉంది. గత నాలుగైదురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పైనుండి వస్తున్న నీటి ప్రవాహానికి ఆకేరు వాగు నిండుకుండలా మారింది. ఆనకట్టకు ఉన్న షట్టర్లు గతంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించబడటంతో వాటిని రిపేరు చేయించడం కోసం పలుమార్లు రైతులు గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పలువురు అధికారులు నిపుణులు కూడా మార్చి నెలలో సందర్శించి నెల రోజుల్లో ఆనకట్ట షెట్టర్లు పూర్తిగా అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు అవి రిపేరు చేయించకపోవడంతో గేట్లు ఎత్తే పరిస్థితి లేక ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉన్నది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. దీనిపై అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

జీపీ కార్మికులపై వివక్ష తగదు









నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె శుక్రవారంతో 23వ రోజుకు చేరింది. ఈ క్రమంలో సమ్మె శిబిరంలో కార్మికులు నోట్లో పచ్చగడ్డి పెట్టుకుని విన్నూత్న నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జేఏసి గౌరవ అధ్యక్షుడు గూడూరి భాస్కర్, మాట్లాడుతూ తమ సమస్యల్ని పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకమన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ, సమాన పనికి సమానవేతనం, హెల్త్ కార్డు, ప్రమాద భీమా వంటి సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, మండల కార్యదర్శి రావుల జగన్నాథం, చిల్పూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జీడి ఆనందం, గుగులోత్ రతన్ సింగ్, మండల నాయకులు సింగపురం కుమార్, గాదరి యాకూబ్, మారపాక దేవయ్య, బొమ్మ గళ్ళ కుమారస్వామి, ఇస్లావత్ రాజశేఖర్, చేపూరి లక్ష్మి, గుండె లక్ష్మి మేడ కోమల, గుర్రం లక్ష్మి గోవింద లక్ష్మిలు పాల్గొన్నారు.

చిల్పూర్: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఎదుట సమ్మె శుక్రవారంతో 23వ రోజుకు చేరింది. కార్మికుల జీవితాల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి మానుకొని తక్షణమే తమ న్యాయమైన సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు జీడి ఆనందం, గుగులోత్ రతన్‌సింగ్, సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం,సుమన్,రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజిని, బాబు, అరవింద్, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం:

గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి23వ రోజు చేరుకుంది. మండల కేంద్రంలో 23వ రోజు సమ్మెలో భాగంగా దున్నపోతుకు గ్రామపంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు యాకుబ్, నర్సింహులు, యూసుబ్ మియా, మహేందర్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామపంచాయతీ ఉద్యోగులు స్పష్టం చేశారు. శుక్రవారం నాటికి సమ్మె 23 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా జిపి ఉద్యోగులు వినూత్న నిరసన తెలిపారు. ఈసందర్భంగా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ల ను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్, రాజు, నాగయ్య, బాబుగౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, నరసయ్య, లలిత , అంజి, లచ్చమ్మ, అశోక్, దయాకర్, కృష్ణయ్య, దవయ్య, కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు పెరుమల్ల బాబుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజు సమ్మె కొనసాగుతున్న సందర్భంగా శిబిరం వద్ద సంఘీభావం తెలిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 52ను రద్దు చేయాలి, పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి, జీవో 60 ప్రకారం కనీస వేతన చట్టం అమలు పరిచి రూ.9600 ఇవ్వాలని కోరుతూ 23వ రోజు సమ్మె చేస్తున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను సానుకూలంగా స్పందించి అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల కారోబారు, బిల్ కలెక్టర్లు ట్రాక్టర్ డ్రైవర్లు పంపు ఆపరేటర్లు, స్వీపర్లు పాల్గొన్నారు.

గూడూరు: గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజుకు చేరింది తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల నాయకులు అధ్యక్షులు`కె.గోపాల్, ఉపాధ్యక్షులు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మొయినోద్దీన్, సీనియర్ కరొబార్లు సత్యనారాయణ, ఉప్పలయ్య, ముత్తయ్య, ఐలయ్య వెంకటేష్, వెంకటయ్య, లక్ష్మయ్య, వీరమల్లు, రాజు, వెంకన్న జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటీలో సాహసం చేశాడు.. సమాచారం అందించాడు..

ధాన్యం, మొక్కలను రక్షించిన యువకుడు....

అభినందించిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని పాకాల వాగు సమీపంలో ఉన్న గోదాముల్లో నిల్వ ఉంచిన మూడు కోట్ల విలువైన ధాన్యం మక్కల సంబంధించి సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయుటకు వరదలు సైతం లెక్కచేయకుండా గూడూరు గ్రామపంచాయతీ వడ్డెర గూడెం చెందిన సంపంగి నాగేందర్ గోదాముల వద్దకు చేరుకొనుటకు సాహసం చేశాడు. గురువారం రోజున భారీ వర్షంలో పాకాల వాగు వరద ఉద్రిక్తత పెరగడంతో గూడూరు కేసముద్రం వెళ్లే రహదారి అంతా నీటితో జలమయమైంది. అయినప్పటికీ నాగేందర్ ధైర్య సాహసాలు చేసి పెద్ద వడ్డరు గూడెం నుంచి సుమారు 600 మీటర్లు ఈదుకుంటూ ధైర్యం చేసి గోదాముల చుట్టూ వరద నీరు ప్రవేశిస్తున్నప్పటికీ అక్కడి సమాచారాన్ని పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టి అధికారులకు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న అధికారులు అప్రమత్తమై ఎట్టి పరిస్థితుల్లో గోదాముల్లోకి నీళ్ల వెళితే సుమారు మూడు కోట్ల పైగా ధాన్యం మొక్కలు నీళ్ల పాలయితాయని గమనించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని నాగేందర్‌కు ఆదేశాలు ఇచ్చారు. అట్టి వర్షంలో వడ్డెరగూడెం చెందినవారికి సమాచారం అందజేసి 25 మందిని గోదాముల వద్దకు రప్పించుకొని వరదలో సైతం మట్టి సేకరించి రెండు గోదాములలోని స్వెటర్ల చుట్టూ కవర్లు వేస్తూ మట్టి పోయించాడు. దీంతో వరద తాకిడి పెరిగిన కూడా ఇలాంటి ప్రమాదం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నాడు. గురువారం రాత్రి అక్కడే ఉండి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాడు. గురువారం నాటి పరిస్థితిని తహసీల్దార్ అశోక్ కుమార్, కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. శుక్రవారం ఎస్‌డబ్ల్యూఎస్ మేనేజర్ రామ్‌గోవింద్, సివిల్ సప్లై మేనేజర్ నారాయణరెడ్డిలు నరేందర్ చేసిన సాహసాన్ని అభినందించారు. గత సంవత్సరం కూడా భారీ వర్షాలలో గోదాముల వద్దకు వెళ్లి సమాచారాన్ని అధికారులకు అందించారు.

రోడ్డు మరమ్మత్తులు చేపడుతాం

ఐటిడిఏ డి ఈ రామ్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో వరద తాకిడికి రోడ్డు ప్రక్కన మట్టి కొట్టుకుపోయి రవాణాకు ఇబ్బందిగా ఏర్పడిందని తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతున్నామని ఐటీడీఏ డిఈ రామ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో పెద్ద చెరువు మత్తడి పారే పక్కన ఉన్నటువంటి కాజు పక్కన వరద తాకిడికి కొట్టుకుపోయిన స్థలాన్ని ఆగ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగ్రామంలో బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామ పెద్ద చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి బాగా పోస్తుండగా అట్టి వరద తాకిడికి ఇక్కడ నిర్మించిన కాసుల పక్కన మట్టి కొట్టుకుపోయి కొంత డాంబర్ రోడ్డు కూడా ధ్వంసం మైందని దీనివల్ల ఆగ్రామ ప్రజా ప్రతినిధులు ఈవరద తాకిడికి అంతా కొట్టుకపోయి ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరగా ఇక్కడికి వచ్చానన్నారు. పరిశీలించిన అనంతరం మట్టి కొట్టుకపోయి రోడ్డు గుంతలుగా ఏర్పడిందని ఆగుంతలో తాత్కాలికంగా మట్టి పోసి రవాణాకు అంతరాయం లేకుండా ప్రజల సౌకర్యం కోసం తాత్కాలికంగా రోడ్డు పనులు నిర్మిస్తున్నామని ఈపనులు మీరు మొదలు పెట్టవచ్చని ఈనివేదికను పైఅధికారులకు పంపిస్తామని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ చిర యాకాంతం గౌడ్, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, వార్డు సభ్యులు మురళి, కారం ప్రశాంత్, నాయకులు పిడుగు యాకన్న, పొట్టకార్ల యాకన్న నోముల వెంకన్న, ప్రవీణ్, ఉమేష్, అజీమ్, మోహిన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గుండె నొప్పి బాధితుడిని

భుజాలపై మోస్తూ ఆస్పత్రికి తరలించిన గ్రామస్థులు

పాకాల చెక్ డ్యాం వరదలతో నిలిచిన రాకపోకలు

ప్రాణాలు అరచేతిలో పట్టుకొని పట్టాలపై రెండు కిలోమీటర్ల పరుగు



నవతెలంగాణ-గార్ల

గుండె నొప్పితో బాధపడుతున్న ఓ రోగిని రెండు కిలోమీటర్ల మేర రైల్వే పట్టాలపై భుజాన ఎత్తుకొని గ్రామస్తులు ఆసుపత్రికి తరలించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాంపురం దళిత కాలనీకి చెందిన బొజ్జ సురేష్ అనే యువకుడికి అకస్మాత్తుగా గుండె నొప్పి రాగా వెంటనే గమనించిన గ్రామస్థులు భుజాలపై ఎక్కించుకొని బాధితుడిని సుమారుగా రెండు కిలోమీటర్ల దూరం వరకు రైలు పట్టాల మీదుగా పాకాల రైల్వే బ్రిడ్జిపై పరుగులు పెడుతూ ఆస్పత్రికి తరలించారు. గత వారం రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పాకాల చెక్ డ్యాంకు భారీగా వరద పోటెత్తడంతో చెక్ డ్యాం పరిసర ప్రాంతాలు మీదుగా వరదనీరు పొంగి ప్రవహిస్తుండడంతో రాంపురం గ్రామానికి వాహనాలు రాలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వెలిబుచ్చారు. రాంపురం గ్రామానికి అంబులెన్స్ కాని, ప్రయివేటు వాహనాలు రావాలంటే సుమారుగా 30 కిలోమీటర్ల దూరం నుండి అటు బయ్యారం, ఇటు డోర్నకల్ మండలాలకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీంతో గత్యంత్రం లేక కొందరు గ్రామస్తులు భాధితుడు సురేష్‌ను భుజాలపై ఎక్కించుకొని ప్రాణాలను అరచేతిలో పట్టుకొని రైల్వే పట్టాలపై పరుగులు పెట్టి మండల కేంద్రానికి తరలించి 108 వాహనం లో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం మూలంగా దశాబ్దాల పాటు చెక్ డ్యాంపై వరదనీటి కారణంగా రాకపోకలు నిలిచిపోతుండటంతో సమీప గ్రామాలకు చెందిన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు అందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం చెక్ డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపాదికన నిర్మాణం చేపట్టాలని రాంపురం, మద్దివంచ పంచాయతీల ప్రజలు, సమీప గ్రామాలకు చెందిన ప్రజలు వేడుకుంటున్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బొమ్మె రబోయిన ఎల్లమ్మ(101) శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ వృద్ధురాలి భౌతి కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమాచారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ గౌడ్, బొమ్మెరబోయిన రాజు, రవి, కాసోజు చారి, పాల బిందెల సంపత్, సోమయ్య, చాట్ల లక్ష్మణ్, పగిడిపాల హరీష్, తదితరులలుఉన్నారు.

ముందుచూపు లేకనే రోడ్డు శిథిలావస్థకు చేరింది : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారుల, పాలకుల ముందు చూపు లేకపోవడంతోనే జనగామ-మరిగడి రోడ్డు శిథిలావస్థకు చేరుకుందని మాజీ శాసనసభ్యులు, టిపిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. వారంరోజులుగా కురుస్తున్న వర్షాల నేపధ్యంలో జనగామ చీటాకోడూర్ వాగు ప్రజల జీవన విధానానికి అడ్డంకిగా మారిన విషయాన్ని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి శుక్రవారం వాగు వద్దకు చేరుకొని పరిస్థితిని ప్రజలను అడగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న వర్షాలకు పైనుంచి వచ్చే వరద నీటి వల్ల ఇక్కడి రోడ్డు తెగిపోయిందని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, ఇక్కడ స్థానికంగా హైలెవల్ బ్రిడ్జ్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. జనగామ నుండి చౌడారం, మరిగడి గ్రామాలతో పాటు తండాలకు వెళ్లే ప్రజలకు అసౌకర్యంగా ఉందన్నారు. వర్షాల వల్ల గ్రామాలకు లింకురోడ్లు దెబ్బతిన్నాయన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ల దుస్థితిపై సమీక్ష నిర్వహించి వరద బాధితులకు సాయం అందించాలన్నారు. వర్షా కాలం వచ్చిన ప్రతిసారి ఈప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్, జిల్లేల సిద్దారెడ్డి, సేవాదల్ రాష్ట్ర ఆంగనైజర్ శ్రీనివాస్‌రెడ్డి, గంగం నర్సింహారెడ్డి, లింగాల నర్సిరెడ్డి, పిట్టల సతీష్, దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్నట్లు మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి ముప్పటి లక్ష్మీనారాయణ తెలిపారు మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి ఆశీర్వాద పరిసర ప్రాంతాలను వివిధ రకాల పంటలను పరిశీలించే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండుమూడు రోజులుగా వర్షాలు కురిసి పంటలు నష్టపోతున్నామని రైతుల తెలపడంతో వేసిన పంటలకు అట్టి పంటలు కోలుకోవడానికి ఏమందులు వాడాలో వాటిని రైతులకు వివరించినట్లు తెలిపారు. కురుస్తున్నటువంటి భారీవర్షాలకు పంటలు ఏవిధంగా కాపాడుకోవాలి అని రైతులకు తగు విధంగా సూచనలు చేసినట్లు తెలిపారు. పత్తి, పెసర మొక్క జొన్న, ఇతర మెట్ట పంటలలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. ఆకేరు వాగు పరిసర ప్రాంతాలలో వేసినటువంటి వరి నాట్లు కొట్టుకపోవడం జరిగిందని, పొలాలలో నీరు పోయిన తర్వాత నార్లు ఉంటే మరలా నాటు వేసుకొని వలెను, ఒకవేళ నార్లు దొరకనిచో సన్న రకాలలో ఆర్‌ఎన్‌ఆర్ 15048 లేదా దొడ్డు రకాలలో కేఎన్‌ఎమ్ 118 నేరుగా వెదజల్లుకోవడం లేదా నారు పోసుకొని నాటు వేసుకోవడానికి అనువుగా ఉంటుందని రైతులకు తెలిపినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

నేలకొరిగిన వృక్షాలను తొలగించిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు

ఎడతెరిపి లేకుండా అతి భారీవర్షాలు కురవడం వల్ల మండలంలోని గాజులగట్టు, గుండెంగ గ్రామాలకు వెళ్లే రహదారిపై భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ ఎం.అశోక్ కుమార్, గూడూరు ఎస్సై రాణాప్రతాప్ తన సిబ్బందితో చక్ర తండా, బొల్లపల్లి, అయోధ్యపురం మీదుగా నెక్కొండ రహదారి వద్దకు వెళ్లి కూలిన చెట్లను సిబ్బంది సహకారంతో తొలగించారు. ఆయాగ్రామాలలో ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా రోడ్లను క్లియర్ చేస్తున్నారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, గాజుల గట్టు గ్రామస్తులు పాల్గొన్నారు

పాకాల వరదనీటిని పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-గార్ల

గత వారం రోజుల నుండి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని రాంపురం చెక్‌డ్యాం వరదనీటి ఉధృతి కొనసాగుతుంది. చెక్ డ్యాంకు భారీగా వరదనీరు చేరుకొని సత్యనారాయణ పురం వెళ్ళే ఆర్అండ్ బి రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండడంతో శుక్రవారం ఎస్సై బానోతు వెంకన్న, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్‌లు వరదనీటిని పరిశీలించి గార్ల-సత్యనారాయణపురం ప్రధాన రహదారిపై రాకపోకలను నిలిపి వేశారు. పూర్తిగా వరదనీరు తగ్గుముఖం పట్టేంత వరకు రాకపోకలు నిలిపివేయడం జరుగుతుందని, వాహనదారులు, ప్రజలు, సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు సహకరించాలని కోరారు.

వరదలపై కాంగ్రెస్ నిరసన



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వర్షం తగ్గి 24 గంటలు గడిచినప్పటికీ పట్టణంలో పలు చోట్ల నీళ్ళు భారీగా నిలిచి ఉండడం పట్ల పలు వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. స్థానిక శాసన సభ్యులు కాని, కౌన్సిలర్లు కాని ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బిసి సెల్ రాష్ట్ర కోర్డినేటర్ చింతకింది మల్లేశం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాజీద్, గోవింద్‌రెడ్డి, షరీఫ్, నోముల రాజు, కొండ శ్రీనివాస్, సౌడ రమేష్, ఫయాజ్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
శనివారం 29 జులై 2023

ప్రభుత్వం తొందరగా స్పందించి ఉంటే

ఇంత నష్టం జరిగేది కాదు

బాధిత కుటుంబాలకు 5 లక్షల నష్టపరిహారం, 25 లక్షల ఆర్థిక సాయం అందించాలి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క డిమాండ్





నవతెలంగాణ- ములుగు

కొండాయి, జంపన్న వాగు పరిసర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క శుక్రవారం పర్యటించి వరద బాధితుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంపన్న వాగు ఉదతంగా ప్రవహించడం తో సుమారు 20 గ్రామాలు నీట మునిగిన పరిస్థితి నెలకొందన్నారు.బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం తొందరగా స్పందించి ఉంటే ఎంత నష్టం జరిగేది కాదన్నారు. కొండాయి, మల్యాల, దొడ్ల, చల్పాక, ఆల్లం వారి ఘనపురం గ్రామాలలో పర్యటించి ముంపుకు గురైన బాధిత కుటుంబాలను సీతక్క పరామర్శించి ఓదార్చారు.గోదావరి ప్రవాహంలో చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలలో ఎమ్మెల్యే సీతక్క పాల్గొన్నారు.బోట్ సహాయంతో వాగు దాటి ప్రజలను పరామర్శించి, అంతక్రియలలో పాల్గొన్నారు. ఎన్డిఆర్ఎఫ్ రిస్క్ టీమ్ సహాయంతో గల్లంతైనా 8 మతదేహాలు వెలికితిసి, మతదేహాలను వాగు దాటింపుచేశారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులునిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయక చర్యలలో సహాయం అందించారు.అపారనష్టం వాటిల్లిందని, ప్రభుత్వం బాధితులందరికి 5లక్షల రూ నష్టపరిహారం అందించి ఇళ్లు నిర్మించాలని, మతుల ప్రతి కుటుంబానికి 25లక్షల రూ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా అసెంబ్లీ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,మండల అధ్యక్షులు చిటమట రఘు,ఎంపీటీసీ గుడ్ల శ్రీలత-దేవేందర్ , జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య,మండల ఉపాధ్యక్షులు ఎండి రియాజ్ , కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్, కన్నాయిగూడెం మండల ఇన్చార్జి జాడి రాంబాబు,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆనాలోచిత విధానంతోనే...

భారీ నష్టం : మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ అనాలోచిత విధానం వలన మానేరు,కాళేశ్వరం బ్యాక్ వాటర్ వరద ప్రవాహంతో మంథని నియోజకవర్గంలో రైతులకు భారీగా నష్టం వాటిల్లిందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆరోపించారు.వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో మండలంలో తాడిచెర్ల, మల్లారం,చిన్నతూండ్ల, వళ్లెంకుంట, దుబ్బపేట గ్రామాల్లో దెబ్బతిన్న పత్తి,వరి పంటలు, కూలిన ఇండ్లు,వరద ప్రవాహానికి మునిగిన ఇండ్లను మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావుతో శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు ప్రకతి వైపరీత్యాన్ని ఎవరు ఆపలేరు కానీ ఇక్కడ జరుగుతున్నది యావత్తు మానవ తప్పిదమన్నారు. అధికార యంత్రం గత వరదల వల్ల నేర్చుకున్న అంశాలు చాలా ఉన్నాయని, వరదలు వస్తే ప్రత్యమ్నాయా చర్యలు ఎలా తీసుకోవాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకతి వైపరీత్యం సంబంధించినపుడు ఏ విధంగా చర్యలు తీసుకోవాలి, దీర్ఘకాలిక స్వల్పకాలిక ప్రణాళికలు వెనువెంటనే తీసుకుంటే ఆస్థి నష్టం ప్రాణ నష్టం, రైతులకు నష్టం ఉండదన్నారు. దురదష్టవశాత్తు ప్రకతి వైపరీత్యం వల్ల వరదలు వస్తే కాలేశ్వర ప్రాజెక్ట్ సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు వరదలు వస్తే ఏలాంటి కార్యచరన తీసుకోవాలనే దానిపై ఇప్పటి వరకు ఎలాంటి మాన్యువల్ తీసుకోలేదన్నారు.వరదలు రాకుండా శాశ్వత పరిస్కారం కోసం కరకట్టలు కట్టలన్నారు..ప్రభుత్వం ముందు చూపు లేక, అధికారుల అనాలోచిత విధానంతో ప్రతి సంవత్సరం బ్యాక్ వాటర్ ద్వారా రైతులకు బారి నష్టం జరుగుతొందన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులకు అధికారులు సర్వేలు నిర్వహించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అలాగే గత సంవత్సరములో భారీగా కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు,కూలిన ఇండ్లకు నష్టం పరిహారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కౌలు రైతులను సైతం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, కిషన్ నాయక్,నాయకులుకేశారపు చెంద్రయ్య రాజు,మదు,ప్రభాకర్ పాల్గొన్నారు.



నిర్వాసితుల సమస్యల

పరిష్కారానికి కృషి చేస్తాం

మండల కేంద్రమైన తాడిచర్ల ఓసిపి ఉపరితలానికి డేంజర్ జోన్ పరిధిలోని నివాస గహాల సమస్య పరిష్కారనికి కషి చేస్తానని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు. శుక్రవారం వరదల్లో కొట్టుకు పోయిన పంటల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యేకు నిర్వాసితులు డేంజర్ జోన్లో ఉన్న ఇండ్ల సమస్యలను విన్నవించారు.ఇండ్లను సేకరించడంలో రెవెన్యూ, జెన్కో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వరద బాధితుల సమస్యలు పూర్తయిన వారం రోజుల్లో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత జెన్కో, జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, డిసిసి అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, భూ నిర్వాసితుల అధ్యక్షులు దండు రమేష్, బండి స్వామి, చెంద్రయ్య బొబ్బిలి రాజు గౌడ్, రామిడి రాజ సమ్మయ్య లతో పాటు మహిళా నిర్వాసితులు పాల్గొన్నారు.



ఎలమకొండ మోహన్ రెడ్డి మృతి బాధాకరం

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎలమకొండ మోహన్ రెడ్డి మతి చాలా బాధాకరం అని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాసర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పసర గ్రామ కమిటీ సీనియర్ నాయకులు ఎల్మకొండ రవి తండ్రిగ మోహన్ రెడ్డి గత రాత్రి మతి చెందగా ఉదయం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మోహన్ రెడ్డి కుమారులు రవి,కష్ణ లను మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారులి. మోహన్ రెడ్డి కి నివాళి అర్పించిన వారిలో జిల్లా మండల కోప్షన్ సభ్యులు బాబర్,తలశిల ప్రసాద్,దిడ్డి మోహన్ రావు, పట్టపు వెంకట్ రెడ్డి,తాటి కొండ శ్రీనివాసా చారీ,బొమ్మ గానీ శ్రీను,తోట కూర వెంకట్రాం,కీర్తి రవి,దానీకెల మల్లేష్, తుమ్మల శివ,సామ నాగమ్మ ఉన్నారు.

కొట్టుకుపోయిన కొండాయి బ్రిడ్జి

రూ.5కోట్లు నిధులు నీళ్లపాలు

గ్రామస్తులకు మళ్లీ మొదలైన కష్టాలు



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

జంపన్న వాగు ఉగ్రరూపానికి నదిపై నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయింది. మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి అంటూ గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. కాగా ఎన్నో సంవత్సరాలుగా వరదల సమయంలో వాగును దాటి మండల కేంద్రానికి రాలేక కొండాయి, మల్యాల, కొత్తూరు, ఐలాపూర్ గ్రామాలు రోజుల తరబడి జలదిగ్బంధంలోని మగ్గుతుండేవి. ఎన్నోసార్లు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు ఐటీడీఏ పిఓలకు మంత్రులకు మొరపెట్టుకోగా ఆ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం మంజూరు అయింది. అయితే 2015 సంవత్సరంలో బ్రిడ్జి నిర్మాణానికి గాను ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం నుండి ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేశారు. అప్పటి ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్మాణం కొనసాగింది బ్రిడ్జి పూర్తయ్యాక ఆయా గ్రామాలు ఎంతో సంతోషం వ్యక్తం చేశాయి . వారి సంతోషం ఎన్నో సంవత్సరాలు మిగరలేదు. 2019లో వచ్చిన వరదలకు బ్రిడ్జి మధ్యలో కుంగిపోయింది. అయినా ప్రజలు ఇదే దిక్కు అంటూ దానిపై నుండే రాకపోకలు సాగించారు. అయితే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో మాత్రం బ్రిడ్జి పై నుండి కాకుండా పక్కన రహదారి ఏర్పాటు చేయించి ఆధారిపైన నుండి రాకపోకలు కొనసాగించేవారు. వరదల సమయంలో మాత్రం ఆ గ్రామస్తులు ఈ బ్రిడ్జి పైనుండే నడిచేవారు. బ్రిడ్జి పునర్నిర్మాణానికి ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదు. దాంతో బ్రిడ్జి అలానే ఉండిపోయింది. కాగా ఇటీవల జంపన్న వాగు ఉగ్రరూపం దాల్చాగా వరద ఉధతికి బ్రిడ్జి లోపల నుండి పిల్లర్లు ఒరిగిపోయి పూర్తిగా కొట్టుకుపోయింది. పని దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పూర్తిగా అవినీతికి పాల్పడంతోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా ధ్వంసం అయిందని,దాంట్లో నాణ్యత లేకుండా పోయిందని గిరిజనుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ మాకు పాత రోజులు గుర్తుకొస్తున్నాయని విచార వ్యక్తం చేస్తున్నారు.



పలిమెల టు కన్నాయిగూడెం

రాకపోకలు బంద్

నవతెలంగాణ-పలిమెల

గోదావరి ఉగ్రరూపం దాల్చిన సంఘటన పలిమెల పంకెన లేంకల గడ్డ సర్వాయి పేట నీలం పల్లి దమ్మూర్, భూరుగుడెం, ముకుణూర్ మోదేడు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఏమీ చేయాలో తెలియక దిక్కు తోచని స్థితిలో ప్రజలు ఉన్నారు. బస్సులు నడవక, ఆటోలు రిక్షాలు కనీసం కాలినడక లో వెళ్ళి నిత్యావసర వస్తువుల కోసం వెళ్ళలేక పాట్లు పడుతున్నారు. తమను ఆదుకోవాలని స్థానికులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. ఏమీ చేయాలో అర్థం కాక అక్కడి మహిళలు గోదావరి తల్లికి పుణ్యస్నాలు చేసి పూజలూ చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాలని పూజలు నిర్వహించారు.



జనజీవనం అతలాకుతలం

నవతెలంగాణ-మల్హర్‌రావు







మండలంలో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జనజీవనం అతలాకుతలమైంది. చిన్న తూండ్ల, మల్లారం, రావులపల్లి,పివి నగర్ గ్రామాల్లో బ్యాక్ వాటర్ వరదలు చుట్టుముట్టి దాదాపు 200 ఇళ్లలోకి భారీగా నీరు చేరడంతో నిత్యవసర వస్తువులు, విలువైన సామగ్రి తడిసి ముద్దయింది. దీంతో తమకు లక్షల్లో నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. వళ్లెంకుంట, ఆన్‌సాన్‌పల్లి,తాడిచెర్ల,చిన్నతూండ్ల, పీవీనగర్, మల్లారం, దుబ్బపేట, రుద్రారం, నాచారం, పెద్దతూండ్ల, కేశారంపల్లి, కుంభంపల్లి గ్రామాల్లో వరద నీటి ప్రవాహంతో 3,600 ఎకరాల్లో పత్తి, నారు మడులు దెబ్బతిని పొలాల్లో ఇసుక మెటలు పెట్టాయి. 20 కరెంట్ స్తంభాలు,30 ట్రాన్స్ పార్మర్లు, 260 కరెంట్ మోటార్లు,ఇరిగేషన్,డ్రిప్స్,పైప్ లైన్లు విద్యుత్ తీగలు కొట్టుకపోయినట్లుగా మండల వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.అలాగే రోడ్లు,కల్వర్టులు వరదల్లో కొట్టుకపోయి కోట్లల్లో నష్టం జరిగిందని బాధిత రైతులు కన్నీరుమున్నీరయ్యారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న బాధిత రైతులను, ఇండ్లు నెలమట్టమైన బాధితులను,వరదల్లో ఇండ్లు మునిగిపోయి నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, రోడ్లు,కల్వర్టులు, దెబ్బతిన్న వాటికి నిధులు మంజూరు చేయాలని మండల ఎంపిపి మల్హర్ రావు, సర్పంచులు జగన్ నాయక్, మమత నర్సయ్య, రమేష్, లింగమూర్తి, ప్రమిలా రాజునాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భారీ వర్షంతో

తెగిన కుంటలు, రోడ్లు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని ధర్మ రావు పేట సీతారాంపురం గ్రామాలలో రెండు కుంటలు తెగిపోయాయి ధర్మ రావు పేట గ్రామంలో కిలోమీటర్ వరకు రోడ్డు తెగి పోయింది. భారీ వర్షంతో మొరంచవాగు ఉదతంగా ప్రవహిస్తుంది పంట పొలాల్లో ఇసుక మేటలు పెట్టాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘనప సముద్రం చెరువు మత్తడి నాలుగు ఫీట్ల ఎత్తులో పోస్తుంది సీతారాంపురం గ్రామంలోని సిర్ర చెరువు. ధర్మ రావు పేట లోని ఊర చెరువు తెగిపోయాయి. గత మూడు రోజుల కురుస్తున్న భార్య వర్షాలతో మండల మొత్తం అల్లా కల్లోలంగా మారిపోయింది. ధర్మ రావు పేట గ్రామస్తులు మండల కేంద్రానికి దూరమయ్యారు. భారీ ఎత్తున పంటలు దెబ్బతిన్నట్లు రైతులు వాపోయారు.



కొండాయి జంపన్న వాగులో


రిస్క్యూ ఆపరేషన్

ఐదు మతదేహాలు లభ్యం

మరో మూడు మతదేహాల కోసం గాలింపు

హెలికాప్టర్ ద్వారా కొండాయి ప్రజలకు ఆహారం ప్యాకెట్లు, నీటి ప్యాకెట్లు

జిల్లా ఎస్‌పి గౌస్ ఆలం



నవతెలంగాణ- ములుగు

గత కొద్దీ రోజులుగా ఏడతేరాపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు హఠాత్తుగా ఉప్పొంగగా కొండాయి, మల్యాల గ్రామం లోకి ప్రవేశించిన భారి వరద గ్రామాన్ని ముంచివేయగా భయభ్రాంతులకు గురి అయిన కొండాయి గ్రామ ప్రజలు పక్క గ్రామానికి చేరుకోవాలని చేసిన ప్రయత్నంలో రషీద్ అను వ్యక్తి కుటుంబం, ఇతరులు కలిపి 8 మంది వాగు ఉద్రీతికి కొట్టుకపోయిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి గౌష్ ఆలం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హుటాహుటిన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.దొడ్ల నుండి కొండాయి మధ్యలో గల వంతెన జంపన్న వాగు ఉద్రీతికి కూలిపోగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంకలిగాయి. ఐన ఎస్పి జిల్లా డిసస్టర్ అండ్ రెస్పాన్స్ ఫోర్స్, ఎన్డిఆర్ఎఫ్ బందాలు శుక్రవారం రంగంలోకి దింపి రక్షణ చర్యలను చేపట్టారు.వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకున్న జిల్లా ఎస్పి, ఓఎస్డి భాధితులను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించారు, వంతెన కూలిపోవడం వలన రవాణా సౌకర్యం లేనందున భాధితులకు హెలికాప్టర్ ద్వారా ఆహారం,మంచి నీళ్లు అందించారు.వరద ఉద్రీతికి 8 మంది గల్లంతు అవగా 5 శవాలు లభ్యం కాగా మరో 3 మతదేహాల ఆచూకీ లభించలేదు.స్వయంగా రంగం లోకి దిగిన జిల్లా ఎస్పి, ఓఎస్డి వారి టీం తో కలిసి 3 గంటల పాటు నిర్వీరామంగా గాలించగా చివరికి కనుగొన్నారు. వెంటనే మతదేహాలను వారి బందువులకు చూపించి తదుపరి కార్యక్రమాల కోసం సిహెచ్సి ఏటూరునాగారం హాస్పిటల్ కు తరలించారు.జిల్లా ఎస్పి గౌష్ ఆలం మాట్లాడుతూ ఈ రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా 5 మంది గర్భిణీ స్త్రీలను,7 మత దేహాలను (1 బాడీ ని గ్రామంలోనే దహన సంస్కారం చేశారు), 3 పేషెంట్స్,1 హదయ సమస్య, 01 ఫిడ్స్, గొంతు సమస్య వారిని, ఇతర సమస్యలు గల వారిని మొత్తంగా 80 మందిని వాగు దాటించి హాస్పిటల్ కు పంపడం జరిగిందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సంకీర్త్, ఎస్ఐ ఏటూరునాగారం కష్ణ ప్రసాద్, ఎస్ఐ రామకష్ణ, డిడిఆర్ఎఫ్ టీం,ఎన్డిఆర్ఎఫ్ టీం పాల్గొన్నారు.